ఈనాడు
శ్రీకాకుళం

మంగళవారం 15 ఆగస్టు 2017 | 16 పేజీలు

సందీప్...ఒక్కసారి కనిపించు!

ఉప్పుటేరులో నాటు తెప్పపై గాలిస్తున్న స్థానికులు



ముప్పల సందీప్

సోమవారం ఉదయం...
ఉప్పుటేరులో ప్రవాహం హోరుగా ఉంది...
మరో వైపు స్నేహితులంతా ఈత కొడుతూ హుషారుగా ఉన్నారు
ఇంతలో...సందీప్(14) కనిపించటం లేదనే విషయం కంగారు రేపింది
మిత్రులు...గజ ఈతగాళ్లు...అగ్నిమాపక సిబ్బంది గాలించారు
తీర వాసులను...ఉద్యోగులను అధికారులు అప్రమత్తం చేశారు
సోమవారం రాత్రి వరకూ ఆచూకీ లభించలేదు!
సందీప్ కుటుంబ సభ్యులు బోరున విలపిస్తున్నారు!

– న్యూస్‌టుడే, వజ్రపుకొత్తూరు

- పూర్తి వివరాలు.... 11 లో



డ్రోన్ కెమెరా, బాడీ కెమెరాతో పోలీసులు





గార్లపాడు, కొల్లివలస వద్ద ఖాళీని పూడ్చేందుకు ముమ్మరంగా సాగుతున్న పనులు

ఆ కళ్లు.. అన్నీ చూస్తున్నాయ్!!

- ప్రతి కదలిక కెమెరాల్లో నిక్షిప్తం!!
- 'వంశధార'లో...ఒక రోజు!!
- 'ఈనాడు' బృందం పరిశీలన

అటొచ్చినదెవరైనా సరే...
ఆ కళ్ల నుంచి తప్పించుకొని
అడుగు కూడా వేయలేరు!!
అక్కడికొచ్చే ఏ వాహనమైనా
ఆ నేత్రాలను దాటి ముందుకు పోలేదు!
పక్షులతోపాటు....
డ్రోన్ కెమెరా చక్కర్లు కొడుతుంది
మనుషులతో పాటు...
జేబుకున్న నిఘా కెమెరా చూస్తుంది
చెట్లఆకులతో పాటు...
అంత దట్టంగా అన్నట్లు గుంపులుగా పోలీసుల బలగం
పని చేసే యంత్రం చుట్టూ
పోలీసుల బందోస్తు... అక్కడ సాగే...
ప్రతి కదలికా...ప్రతి అంశం
క్షణక్షణం...ఉన్నతాధికారులకు చేరిపోతుంది!
ఇదీ... 'వంశధార' జలాశయం...పరిసర ప్రాంతాల్లో ప్రస్తుత పరిస్థితి.

ఈనాడు - శ్రీకాకుళం

సోమవారానికి ఓ ప్రత్యేకత ఉంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పోలవరం పనులను సమీక్షించేది ఆ రోజే. అందుకే...'సోమవారం నాకు 'పోలవారం' అయింది. ఆ ప్రాజెక్టు పూర్తయ్యే వరకూ అంతే' అని పలుసార్లు ముఖ్యమంత్రి ఉద్ఘాటించారు. శ్రీకాకుళం జిల్లాలోనూ మంత్రులు, కలెక్టర్, ఇంజినీరింగు అధికారులతో కలిసి వంశధార పనులను సమీక్షించేది ఈ రోజే. వంశధార ప్రాజెక్టు పనులను ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. ఎట్టి పరిస్థితుల్లోనూ 2018 జనవరి అయిదు నాటికి హిరమండలం జలాశయాన్ని నింపాలని భావిస్తోంది. మరో వైపు పరిహారం పంపిణీ పూర్తిచేయాలని నిర్వాసితులు డిమాండ్ చేస్తున్నారు. అయితే మొత్తం పరిహారాన్ని ఇచ్చేశామని.. ఇంకా ఎక్కడైనా న్యాయబద్ధంగా రావాల్సి ఉంటే.. చెల్లించేందుకు సిద్ధంగా ఉన్నామన్న విజ్ఞాపనలతో పాటు చట్టపరిధిలో పనులు సాగించేందుకు ప్రభుత్వం చాకచక్యంగా వ్యవహరిస్తోంది. గత వారం రోజులుగా హిరమండలం జలాశయ ప్రాంతం పోలీసు బలగాల గుప్పిట ఉంది. 'వంశధార జలాశయం'లో అసలు ఏం జరుగుతోంది.. సోమవారం క్షేత్రస్థాయిలో 'ఈనాడు' బృందం పరిశీలించిన అంశాలతో ప్రత్యేక కథనం...

ఇదే తులగాం గెడ్డ.. ఇది వెళ్లే ఖాళీని పూడ్చేస్తే ఈ నీరంతా జలాశయంలోకే చేరుతుంది.



ఆగస్టు 14, సోమవారం
వంశధార జలాశయం వద్ద ఏం జరిగిందంటే..

16 లో

సాయన్నగెడ్డ ఉగ్రరూపం

సంతకవిటి ప్రాంతంలో సాయన్నగెడ్డ మరోసారి ఉగ్రరూపం దాల్చింది. ఈ ప్రాంతంలో కురిసిన వర్షాలకు పొంగి ప్రవహిస్తోంది. ఈ గెడ్డ పరిధిలోని వందలాది ఎకరాల్లో వరి నాట్లు మునిగిపోయాయి. వరద ఉద్ధృతికి హొంజరాం - మల్లయ్యపేట రహదారిపై ప్రవహిస్తున్న నీటిని చిత్రంలో చూడొచ్చు.

– న్యూస్‌టుడే, సంతకవిటి



10 లో

వేడుకకు అంతా సిద్ధం!



స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలకు సిక్కోలు ముస్తాబయింది. శ్రీకాకుళంలోని కె.ఆర్.మైదానంలో సకల ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికే పలు ప్రభుత్వ శాఖల స్టాళ్లు, పథకాలను వివరించే శకటాలను సిద్ధం చేశారు. బందోబస్తు ఏర్పాట్లను పోలీసులు పరిశీలించారు. సంయుక్త కలెక్టర్-2 రజనీకాంతరావు అధికారులతో సమీక్షించారు. మైదానంలో పరిశీలించి పలు సూచనలు చేశారు. – న్యూస్‌టుడే, కలెక్టరేట్(శ్రీకాకుళం)

6 లో

ప్రతిభావంతులకు పురస్కారాలు 3,6 లో



డయల్ 100కు 58,418 ఫోన్లు

అరసవల్లి, న్యూస్‌టుడే: జిల్లా పోలీసు శాఖలో ఉన్న డయల్ 100కు 58,418 ఫోన్ కాల్స్ మొత్తంగా వచ్చాయని ఎస్పీ త్రివిక్రమవర్మ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అందులో శారీరక నేరాలకు సంబంధించి 9,306, ప్రమాదాలకు సంబంధించి 25,973 కాల్స్ రాగా, దొంగతనానికి సంబంధించిన నేరాలు 864, ఆత్మహత్య, ప్రయత్నం 3,426, ఇతర నేరాలకు సంబంధించిన కాల్స్ 18,849 పేర్కొన్నారు. ప్రజలందరూ డయల్ 100ను వినియోగించుకోవాలని సూచించారు.

● సోమవారం ఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన కుటుంబ సలహా కేంద్రంకు 16 వినతులు వచ్చాయి. ఇందులో ఏడింటిని రాజీ చేయగా, తొమ్మిదింటిని పెండింగ్‌లో ఉంచారు. ఏఎస్పీ షీరీన్ బేగం వీటిని స్వీకరించారు.

భయం.. ఆ దారులగుండా వెళ్లాలంటే!
భయం.. ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని!
భయం.. ఏ కల్వర్టు కూలుతుందోనని!
భయం.. మలుపుల వద్ద ఏ వాహనం ఢీకొంటుందోనని!
భయం.. ఏ ప్రవాహంలో కొట్టుకుపోతామోనని!

భయం... భయం

న్యూస్‌టుడే పరిశీలన

రహదారులపై ఏళ్ల కిందట నిర్మించిన కల్వర్టులు ప్రస్తుతం శిథిలావస్థకు చేరుకున్నాయి. ముఖ్యంగా ఆర్‌అండ్‌బీ రహదారులపై ఉన్నవి కూలిపోయే స్థితిలో ఉన్నాయి. ఈ మార్గాల గుండా ప్రయాణించాలంటేనే భయాందోళన చెందుతున్నారు. జిల్లాలోని చాలా కల్వర్టులను 50 నుంచి 20 ఏళ్ల కిందట నిర్మించినవే ఎక్కువ. కొన్ని బ్రిటీష్ కాలంలో నిర్మించినవి కూడా ఉన్నాయి. ముఖ్యంగా పది, ఇరవై ఏళ్ల కిందట నిర్మించినవే బీటలు వారి ప్రమాదకర స్థితిలో ఉన్నాయి. వీటిని ఆధునికీకరించాల్సి ఉన్నా పట్టించుకున్నవారే లేరు. నిత్యం వందల వాహనాలు తిరిగే ఈ దారుల మీద ఎప్పుడు ఏ ప్రమాదం సంభవిస్తుందోనని బిక్కుబిక్కుమంటూ ప్రయాణించాల్సి వస్తోంది.

-న్యూస్‌టుడే, యంత్రాంగం

107 ఏళ్లు



వంగర మండలం బంగారువలస వద్ద తోటపల్లి కుడి కాలువ వంతెన

30 ఏళ్లు



సంతకవిటి : మండవకురిటి - టంకాలదుగ్గివలస రహదారిపై రెల్లిగెడ్డ మీద

67 ఏళ్లు



సంతకవిటి - చిత్తారపురం రహదారిలో వాసుదేవపట్నం వద్ద దెబ్బతిన్న కల్వర్టు

100 ఏళ్లు



అలికాం-బత్తిలి రహదారిలో సవలాపురం కూడలి వద్ద

8 ఏళ్లు



అంబకండి ఉంగరాడ రహదారిలో

ప్రతిపాదనలు పంపించాం...

జిల్లాలో ఆర్‌అండ్‌బీ రహదారులపై శిథిలమై ప్రమాదకరంగా ఉన్న కల్వర్టులను గుర్తించాం. వీటి స్థానంలో కొత్త వాటిని నిర్మించేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించాం. నిధులు మంజూరైన వెంటనే కొత్తవి నిర్మించేందుకు చర్యలు తీసుకుంటాం.

- రామచంద్ర, ఎస్ఈ, ర.భ.శాఖ

40 ఏళ్లు




టెక్కలి : గంగాధరపేట వద్ద

40 ఏళ్లు



టెక్కలి : చిన్నలక్ష్మీపురం కూడలి వద్ద

10 ఏళ్లే



వీరఘట్టం నాగావళి కాలువపై అచ్చెపువలస వద్ద నిరుపయోగంగా ఉన్న వంతెన

10 ఏళ్లు



ఖండ్యాం రహదారిలో ప్రమాదకరంగా..

వరిసాగులో చేపల పెంపకం

పల్లిపేట(పోలాకి), న్యూస్‌టుడే: వరి సాగు చేస్తున్న పొలంలో కొంతభాగాన్ని చెరువుగా మార్చి అందులో చేప పిల్లలను వేసి పెంపకం చేపట్టే విధానాన్ని పోలాకి మండలం పల్లిపేటకు చెందిన రైతు డి,రాజారావు చేపట్టారు. ఈ నేపథ్యంలో గ్రామానికి సోమవారం ఇక్రిసాట్ శాస్త్రవేత్తలు నవీన్‌కుమార్, శ్రీనివాసరావు, బాలకృష్ణ వచ్చి వారు తెచ్చిన 800 చేపపిల్లలు వేశారు. ఈ సందర్భంగా నవీన్‌కుమార్ మాట్లాడుతూ పలు ప్రాంతాల్లో ఈ విధానం అమలవుతోందని, నీటి సదుపాయం ఉన్న చోట వరితోపాటు చేపల పెంపకం ద్వారా కూడా ఆదాయం పొందవచ్చునన్నారు. కార్యక్రమంలో రైతు రాజారావు, ఇక్రిసాట్ మండల సమన్వయకర్త జయరాం తదితరులు పాల్గొన్నారు.



పల్లిపేటలో వరి పొలం వద్ద చేపలు వేయడానికి వచ్చిన ఇక్రిసాట్ శాస్త్రవేత్తలు

ప్రతిభావంతులకు పురస్కారాలు

కలెక్టరేట్ (శ్రీకాకుళం), న్యూస్‌టుడే: జిల్లాలోని వివిధ శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది, తదితరులు ప్రభుత్వ ప్రతిభా పురస్కారాలకు ఎంపికయ్యారు. వారికి ఈ పురస్కారాలను స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మంగళవారం నగరంలోని కేఆర్ స్టేడియంలో అందించనున్నారు.



ఏర్పాట్లపై సూచనలు చేస్తున్న సంయుక్త కలెక్టర్-2 రజనీకాంతరావు

జిల్లా అధికారులు

1. ఎల్. శివశంకర్, పీఓ, ఐటీడీఏ
2. జి. సి. కిశోర్‌కుమార్, పీడీ, డీఆర్‌డీఏ
3. హెచ్. కూర్మారావు, పీడీ, డ్వామా
4. ఎం. ఎ. రహీమ్, ఏడీ, ఉద్యానవనశాఖ
5. బి. రాజారావు, ఈడీ, బీసీ కార్పొరేషన్
6. కె. వి. ఆదిత్యలక్ష్మి, ఈడీ, ఎస్సీ కార్పొరేషన్
7. ఎస్. తిరుపతిరావు, జిల్లా వైద్యాధికారి
8. దవళ భాస్కర్‌రావు, ఆరోగ్య అధికారి, నగరపాలక సంస్థ
9. ఆర్. గున్నయ్య, ఆర్డీవో, పాలకొండ
10. బలివాడ దయానిధి, ఆర్డీవో, శ్రీకాకుళం
11. పి. సుగుణాకర్‌రావు, ఈఈ, సర్వశిక్ష అభియాన్
12. జె. సీతారామారావు, ఎస్డీసీ, కొవ్వాడ
13. డి. తిరుమలరావు, ఎస్ఈ, టీబీపీసీ

కలెక్టర్ కార్యాలయం

14. పి. శేఖర్, పర్యవేక్షకులు, లీగల్ సెల్
15. డి. రామ్మూర్తి, ఉప తహసీల్దార్
16. ఎన్. ప్రసాదరావు, ఉప తహసీల్దార్, భూసంస్కరణలు
17. ఎం. శ్రీకాంత్, సీసీ, సంయుక్త కలెక్టర్
18. ఎస్. బాలకృష్ణ, సీనియర్ సహాయకులు, బి విభాగం
19. పి. కృష్ణకాంత్, జూనియర్ సహాయకులు, సి విభాగం
20. జ్యోతిప్రసాద్, కంప్యూటర్ ఆపరేటర్, హెచ్ విభాగం
21. ఎస్. సురేశ్, ఆఫీసు సబార్డినేట్
22. బి. రామారావు, కలెక్టర్ దఫేదార్
23. ఎస్. సత్యం, ఆఫీసు సబార్డినేట్

శ్రీకాకుళం రెవెన్యూ డివిజన్

24. కె. రామ్మోహన్‌రావు, తహసీల్దార్, ఎచ్చెర్ల
25. పి. రమేశ్‌బాబు, ఏఓ, కలెక్టర్ కార్యాలయం
26. ఎస్. బాబ్జీరావు, తహసీల్దార్, బూర్జ
27. జె. రామారావు, తహసీల్దార్, పోలాకి
28. ఎం. రవికుమార్, ఏఎస్ఓ, శ్రీకాకుళం
29. జి. గోవిందరాజులు, ఉప తహసీల్దార్, ఆర్డీవో కార్యాలయం, శ్రీకాకుళం
30. ఎం. రాజేశ్వరి, వీఆర్వో, మొదలవలస, పొందూరు
31. ఎం. నర్సింగరావు, వీఆర్వో, చోడవరం క్లస్టర్, నరసన్నపేట
32. కె. గౌరినాయుడు, వీఆర్ఎ, కొండములగాం, రెవెన్యూ క్లస్టర్, రణస్థలం

టెక్కలి రెవెన్యూ డివిజన్

33. డి. రామ్మోహన్‌రావు, తహసీల్దార్, కంచిలి
34. ఆర్. గోపాలరత్నం, తహసీల్దార్, సోంపేట
35. టి. కల్యాణచక్రవర్తి, తహసీల్దార్, పలాస
36. ఆర్. అప్పలరాజు, తహసీల్దార్, టెక్కలి
37. డి. సోనీకిరణ్, ఉప తహసీల్దార్, కోటబొమ్మాళి
38. ఎస్. రమణయ్య, తహసీల్దార్, వజ్రపుకొత్తూరు
39. ఆర్. రామారావు, రెవెన్యూ పరిశీలకులు, టెక్కలి
40. జి. కోటేశ్వరరావు, వీఆర్వో, టెక్కలి
41. జి. హిమగిరి, వీఆర్వో, పలాస

పాలకొండ రెవెన్యూ డివిజన్

42. ఎం. కాశీప్రసాద్, తహసీల్దార్, హిరమండలం
43. ఎం. సావిత్రి, తహసీల్దార్, కొత్తూరు
44. పి. పాపారావు, తహసీల్దార్, వంగర
45. ఆర్. రవి, ఉప తహసీల్దార్, సారవకోట
46. బి. ప్రసాదరావు, ఉప తహసీల్దార్, మెళియాపుట్టి
47. జి. శంకరరావు, ఉప తహసీల్దార్, కొత్తూరు
48. బి. గోవిందరావు, ఉప తహసీల్దార్, వంగర
49. వి. శంకరరావు, ఉప తహసీల్దార్, హిరమండలం
50. వై. అనిల్‌కుమార్, సీనియర్ సహాయకులు, హిరమండలం
51. పి. అప్పలనాయుడు, వీఆర్వో, కొత్తూరు
52. జి. అప్పారావునాయుడు, వీఆర్వో, వీరఘట్టం
53. వై. చిరంజీవులు, వీఆర్వో, తులగాం, హిరమండలం
54. వి. రాంబాబు, ఆఫీసు సబార్డినేట్, పాలకొండ
55. బి. గణేశ్, వీఆర్ఎ, చిత్తారపురం, సంతకవిటి
56. సి. సింహాచలం, వీఆర్ఏ, హిరమండలం
57. రమేశ్, వీఆర్ఎ, ఆడంగి, కొత్తూరు

భూసేకరణ విభాగం యూనిట్-3

58. ఎన్. హనుమంతరావు, ప్రత్యేక ఉప తహసీల్దార్, శ్రీకాకుళం
59. ఎన్. సత్యనారాయణ, సీనియర్ సహాయకులు, శ్రీకాకుళం

పోలీసు శాఖ

60. ఎస్. ఉషాకిరణ్, కానిస్టేబుల్, రెండో పట్టణ పోలీస్టేషన్
61. బి. గణేశ్, ఎస్. ఐ., గార
62. కె. భుజంగరావు, హెడ్ కానిస్టేబుల్, గార
63. ఎన్. వి. రమణ, హెడ్ కానిస్టేబుల్, ట్రాఫిక్ పోలీస్టేషన్
64. జి. రాజేశ్, ఎస్. ఐ., టెక్కలి
65. ఎల్. పాపారావు, హెడ్‌కానిస్టేబుల్, టెక్కలి
66. ఎ. లక్ష్మునాయుడు, ఎ. ఎస్. ఐ, జి. సిగడాం
67. జి. చంద్రబాబు, డీఎస్పీ, ఏఆర్, ఎచ్చెర్ల
68. కె. చంద్రశేఖర్, కానిస్టేబుల్, మహిళా పోలీస్‌స్టేషన్
69. ఎస్. దుర్గారావు, ఎస్. ఐ., పీసీఆర్, శ్రీకాకుళం
70. కె. రమణ, హెడ్ కానిస్టేబుల్, స్పెషల్ బ్రాంచి
71. సూర్యనారాయణ, హెడ్ కానిస్టేబుల్, స్పెషల్ బ్రాంచి
72. తేజేశ్వరరావు, కానిస్టేబుల్, స్పెషల్ బ్రాంచి
73. పి. వి. నరసింహులు, కానిస్టేబుల్, ఎస్సీ, ఎస్టీ సెల్, శ్రీకాకుళం
74. జి. వి. రెడ్డి, హెడ్ కానిస్టేబుల్, డీపీటీసీ, శ్రీకాకుళం
75. డి. రమణ, హోంగార్డ్, డీపీటీసీ, శ్రీకాకుళం
76. పి. సన్యాసిరావు, హోంగార్డ్, జిల్లా పోలీసు కార్యాలయం
77. వై. లిల్లీభాయ్, సీనియర్ సహాయకులు, జిల్లా పోలీసు కార్యాలయం
78. టి. సురేష్, జూనియర్ సహాయకులు, జిల్లా పోలీసు కార్యాలయం
79. బి. గౌరీ శంకరరావు, జూనియర్ సహాయకులు, జిల్లా పోలీసు కార్యాలయం
80. జి. జయశ్రీ, సూనియర్ సహాయకులు, జిల్లా పోలీసు కార్యాలయం
81. ఎం. లక్ష్మయ్య, ఎస్. ఐ., డీసీఆర్బీ, శ్రీకాకుళం
82. పి. వి. రమణ, ఎ. ఎస్. ఐ, డీసీఆర్బీ, శ్రీకాకుళం
83. పీజేవీ భగవతరావు, హెడ్ కానిస్టేబుల్, డీసీఆర్బీ, శ్రీకాకుళం
84. వి. సుబ్రహ్మణ్యం, డీఎస్పీ, మహిళా పోలీస్ స్టేషన్
85. వి. వాణిశ్రీ, ఎస్. ఐ., శ్రీకాకుళం
86. బి. రతి, కానిస్టేబుల్, మహిళా పోలీస్టేషన్, శ్రీకాకుళం

డీఎస్వో కార్యాలయం

87. బి. కుమారస్వామి, సీనియర్ సహాయకులు, శ్రీకాకుళం
88. ఆర్. సోమేశ్వరరావు, సీఎస్‌డీటీ, సీతంపేట
89. జి. ఎల్. ఇ. శ్రీనివాసరావు, సీఎస్‌డీటీ, ఆమదాలవలస
90. ఎన్. వెంకట్రావు, సీఎస్‌డీటీ, శ్రీకాకుళం
91. కె. మధుబాబు, సీఎస్‌డీటీ, పలాస
92. బీవీవీఎన్. రాజు, సీఎస్‌డీటీ, కోటబొమ్మాళి
93. ఎం. గణపతి, సీఎస్‌డీటీ, ఇచ్ఛాపురం

ఖజానా శాఖ

94. కె. సత్యవతి, ఆఫీసు సబార్డినేట్, జిల్లా ఖజానా శాఖ, శ్రీకాకుళం
95. జి. మోహన్‌రావు, ఏటీవో, జిల్లా ఖజానాశాఖ, శ్రీకాకుళం

జిల్లా పరిషత్తు

96. పి. రాంబాబు, ఎంపీడీవో, నందిగామ
97. వై. రవీంద్రకుమార్, ఎంపీడీవో, టెక్కలి
98. రాజేశ్వరరావు, ఎంపీడీవో, కొత్తూరు
99. జి. మోహన్‌రావు, సీనియర్ సహాయకులు, శ్రీకాకుళం
100. కె. నరసింహమూర్తి, జూనియర్ సహాయకులు, శ్రీకాకుళం
101. యు. సత్యనారాయణ, సీనియర్ సహాయకులు, ఎంపీడీవో కార్యాలయం, శ్రీకాకుళం
102. ఎస్. రజనీకాంత్, సీనియర్ సహాయకులు, వీరఘట్టం
103. ఎం. సూర్యారావు, డ్రైవర్, జిల్లా పరిషత్తు, శ్రీకాకుళం
104. ఎ. లక్ష్మీనారాయణ, ఆఫీసు సబార్డినేట్, . జిల్లా పరిషత్తు, శ్రీకాకుళం
105. ఎస్. శ్రీనివాసులు, సీనియర్ సహాయకులు, ఎంపీడీవో కార్యాలయం, ఎచ్చెర్ల
106. యు. రమేశ్, సీనియర్ సహాయకులు, లావేరు
107. బి. శివరాం, జూనియర్ సహాయకులు, రాజాం
108. ఎ. గజపతిరావు, రికార్డ్ అసిస్టెంటు, జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల, కొత్తకోట

వైద్య, ఆరోగ్యశాఖ

109. డాక్టర్‌బి. జగన్నాధరావు, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి
110. డాక్టర్ టి. పాపినాయుడు, వైద్యఅధికారి, పీహెచ్‌సీ, మందస
111. డాక్టర్ జి. గణపతిరావు, వైద్యఅధికారి, పీహెచ్‌సీ, కుసుమి
112. టి. రఘు, ఫార్మాసిస్టు, సీఎస్‌సీ, సోంపేట
113. సీహెచ్. భూలోక, మహిళా ఆరోగ్య కార్యకర్త, ఎస్‌సీజీఎస్ పురం, కవిటి
114. బి. సుజాత, మహిళా ఆరోగ్య కార్యకర్త, భామిని
115. ఎస్వీ నరసింహం,ఫార్మాసిస్టు, పీహెచ్‌సీ, కింతలి
116. డి. వీరాజు,. సీహెచ్‌వో, నందిగాం
117. బి. శివప్రసాద్, లాబ్‌టెక్నిషియన్, పీహెచ్‌సీ, బట్టిగల్లూరు,
118. బీఎస్‌ఎల్‌ఎన్. పట్నాయక్, ఏఎస్వో, శ్రీకాకుళం
119. పి. మురళి, ఎంఐఎస్ ఆఫీసర్, శ్రీకాకుళం
120. వి. సురేశ్‌కుమార్, ఏపీఎంవో, పీహెచ్‌సీ, జలుమూరు

జిల్లా అంధత్వ నివారణ సంస్థ

121. పి. వి. కె. అప్పారావు, పారామెడికల్, ఆఫ్తాలమిక్ ఆఫీసర్, సీహెచ్‌సీ, రణస్థలం

108 సేవలు

122.. పి. వెంకటరమణ, ఈఎంఈ, శ్రీకాకుళం
123. పి. సత్యం, ఈఎంటీ, పలాస

ఎన్టీఆర్ వైద్యసేవ

124. పి. లక్ష్మణరావు, పీహెచ్‌సీ, నరసన్నపేట

ఆసుపత్రుల సమన్వయశాఖ

125. డాక్టర్ ఈఎన్‌వి. నరేశ్‌కుమార్, సీహెచ్‌సీ, సీతంపేట
126. ఎం. రామచంద్రరావు, సీహెచ్‌సీ, నరసన్నపేట

క్షయ నియంత్రణ అధికారి

127. జి. సురేశ్‌కుమార్, స్టాటికల్ అసిస్టెంట్, శ్రీకాకుళం

మలేరియాశాఖ

128. సీహెచ్. వెంకట్రావు, సబ్‌యూనిట్ ఆఫీసర్, పొందూరు

విద్యాశాఖ

129. బి. తేజేశ్‌కుమార్, ఏపీవో, శ్రీకాకుళం
130. టి. సుధాకర్, జూనియర్ సహాయకులు, శ్రీకాకుళం
131. ఎ. శాంతారావు, ఏఎస్‌వో, శ్రీకాకుళం
132. వి. రామారావు, ఏఎస్వో, శ్రీకాకుళం
133. ఎన్. ఆర్‌కె. ప్రశాంత్, సీనియర్ సహాయకులు, శ్రీకాకుళం
134. బి. జగదీశ్, సీనియర్ సహాయకులు, శ్రీకాకుళం
135. ఎం. భాస్కరరావు, జూనియర్ సహాయకులు, శ్రీకాకుళం
136. డి. కూర్మారావు, ఎఎస్ఓ, శ్రీకాకుళం

వయోజన విద్య

137. కె. సుధాకర్, మండల కోఆర్డినేటర్, గార

సర్వశిక్ష అభియాన్

138. ఆర్. గణపతిరావు, డిప్యూటీ ఈఈ, శ్రీకాకుళం
139. పి. రామనాధం, సైట్ ఇంజినీర్, శ్రీకాకుళం
140. పి. పద్మావతి, సీనియర్ సహాయకులు, శ్రీకాకుళం
141. ఎస్. రమ్య, ప్రత్యేక అధికారి, కె. జి. బి. వి., నందిగాం

బీసీ కార్పొరేషన్

142. కె. శంకరరావు, ఏఈవో, శ్రీకాకుళం
143. కె. ప్రకాశరావు, అకౌంటెంట్, శ్రీకాకుళం

ఎస్సీ కార్పొరేషన్

144. టి. రామకోటి, ఏఈవో, శ్రీకాకుళం
145. బి. కూర్మయ్య, డేటా ఎంట్రీ ఆపరేటర్, శ్రీకాకుళం
146. ఎస్. గురివి నాయుడు, సీనియర్ సహాయకులు

రాష్ట్ర ఆడిట్ శాఖ

147. ఎం. చంద్రశేఖర్, జూనియర్ ఆడిటర్
148. డి. భారతి, జూనియర్ ఆడిటర్

జిల్లా గ్రంథాలయం

149. టి. వైకుంఠరావు, గ్రంథాలయ అధికారి, టెక్కలి
150. బి. గణేశ్‌బాబు, గ్రంథాలయ అధికారి, పాలకొండ
151. ఎం. నీలమ్మ, గ్రంథాలయ అధికారి, బారువ

భూగర్భజల శాఖ

152. కె. కిరణ్, జూనియర్ సహాయకులు, శ్రీకాకుళం
153. ఎన్. కృష్ణారావు, టెక్నికల్ బేరియర్, శ్రీకాకుళం

మెప్మా

154. వై. శారదావాణి, కమ్యూనిటీ ఆర్గనైజర్

సివిల్ సప్లయిస్ కార్పొరేషన్

155. ఎస్. హరిశ్చంద్రుడు, ఎంఎల్‌ఎస్ ఇన్‌ఛార్జి, పలాస

రవాణా శాఖ

156. పి. గోపీకృష్ణ, ఏఎంవీఐ, శ్రీకాకుళం
157. బి. రామునాయుడు, కానిస్టేబుల్, శ్రీకాకుళం

దేవాదాయశాఖ

158. సి. హెచ్. లక్ష్మి, సీనియర్ సహాయకులు, శ్రీకాకుళం

సర్వే, ల్యాండ్ రికార్డ్స

159. ఎల్. జగన్మోహన్‌రావు, జూనియర్ సహాయకులు, శ్రీకాకుళం

సాంఘిక సంక్షేమ శాఖ

160. కె. సుజాత, సంక్షేమ అధికారిణి, రణస్థలం
161. ఎల్. ఎల్. ప్రసన్నకుమార్, జూనియర్ సహాయకులు, శ్రీకాకుళం

కార్మికశాఖ, టెక్కలి

162. ఎం. విజయకుమార్, సహాయ కార్మిక అధికారి, టెక్కలి
163. వి. దుర్గ, జూనియర్ సహాయకులు, హిరమండలం

పశు సంవర్ధకశాఖ

164. డాక్టర్ సిహెచ్. రాజతిమ్మ రెడ్డి, అసిస్టెంటు డైరెక్టర్, పొందూరు
165. డాక్టర్ యు. తిరుపతిరావు, పశువైద్యాధికారి, జలుమూరు

పీడీ డ్వామా

166. రమణమ్మ, ఏపీడీ, సీతంపేట
167. టివి. రమణమూర్తి, హెచ్‌ఆర్ మేనేజర్, శ్రీకాకుళం
168. సిహెచ్. సత్యనారాయణ, ఏపీవో, ఎచ్చెర్ల
169. ఎ. పాండురంగనాధం, జేఈ, పాతపట్నం
170. ఈ. వెంకటేశ్, కంప్యూటర్ ఆపరేటర్
171. కె. సింహాద్రి, ఆఫీసు సబార్డినేట్

నెడ్‌క్యాప్

172. ఆర్. జయవాణి, జూనియర్ సహాయకులు, శ్రీకాకుళం

జిల్లా జైళ్లశాఖ

173. సిహెచ్. కిరణ్, డిప్యూటీ జైలర్, శ్రీకాకుళం
174. వి. బాపూజీ, వార్డర్, శ్రీకాకుళం

(మిగతా 6వ పేజీలో)

ఇచ్ఛాపురం

తెరపై ఈనాడు

★ ఎల్‌మాక్స్ సినిమా (శ్రీమణికంఠ): జయ జానకి నాయక, పూర్ణ - నేనే రాజు నేనే మంత్రి ★ సోంపేట : శ్రీనివాస - నేనే రాజు నేనే మంత్రి, శివ - లై ★ కవిటి : మహాలక్ష్మి - నేనే రాజు నేనే మంత్రి, అశోక్ - లై
– న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

ఉద్యానపంటల అభివృద్ధికి చర్యలు

కవిటి(గ్రామీణం, న్యూస్‌టుడే : కొబ్బరిబోర్డు ఆధ్వర్యంలో ఉద్యానపంటల అభివృద్ధికి చర్యలు చేపడుతున్నట్లు ఏఎంసీ మాజీ అధ్యక్షుడు పండి.దేవేంద్ర మూర్తి అన్నారు. జల్లుపుట్టుగలో సోమవారం నార్త్యమ్మ, అభయాంజనేయ రైతు సంఘాలకు ఉచితంగా మామిడి మొక్కలు పంపిణీ చేశారు. సుమారు 100 మంది రైతులకు 900లకు పైగా మొక్కలు అందజేశారు. మలివిడత మరిన్ని రకాల మొక్కలు పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు.

భక్తుల కల్పవల్లి.. భరతమాత

● పల్లెవాసుల దేశభక్తికి ప్రతీక
● గ్రామ దేవతగా ఆరాధిస్తున్న ప్రజలు
● దేశంలోనే అరుదైన ఆలయం


సీహెచ్.కపాసుకుద్ది గ్రామం

విశ్వసనీయతకు మారుపేరుగా ఉన్న ఆ గ్రామస్థులంతా కుల, మత, సంప్రదాయాల పేరిట పూజలు చేస్తారు. మరికొంతమంది స్థానికత, ప్రాంతీయవాదాన్ని అనుసరించి వివిధ దేవుళ్లను ఆరాధిస్తూ పూజలు చేస్తారు. ఏ గ్రామంలోనైనా స్థానిక అమ్మవార్లను గ్రామ దేవతలుగా కొలుస్తూ నిత్య, వార్షిక ఉత్సవాలు నిర్వహించడం పరిపాటి. కానీ కవిటి మండలంలోని సీహెచ్.కపాసుకుద్ది గ్రామంలో మాత్రం వీటన్నింటికి భిన్నంగా దేశభక్తి ఉట్టిపడేలా భరతమాతను తమ గ్రామదేవతగా భావించి కొలుస్తారు. మొక్కులు చెల్లించుకుంటారు. ఆంగ్లేయుల కాలంలో తమకు పొంచివున్న ముప్పు నుంచి గ్రామాన్ని కాపాడిన దేవతగా భావించిన ప్రజలు అప్పటినుంచి భరతమాతను కొలుస్తూ తమ దేశభక్తిని చాటుకుంటున్నారు. నేడు స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రాష్ట్రంలోనే ఏకైక భరతమాత ఆలయంగా ప్రసిద్ధిచెందిన కపాసుకుద్ది గ్రామస్థుల ప్రత్యేకత, ఆలయం ఏర్పాటు, మొక్కులు చెల్లించడం వంటి వివరాలతో ప్రత్యేక కథనం..

కపాసుకుద్ది (కవిటి గ్రామీణం):

కవిటి మండలంలోని తీరప్రాంత మత్స్యకార గ్రామం సీహెచ్.కపాసుకుద్ది. ఇక్కడి ప్రజల ప్రధాన వృత్తి చేపలవేట. 64 ఏళ్లుగా భరతమాతను గ్రామదేవతగా ఆరాధిస్తూ పూజలు చేస్తున్నారు. గ్రామస్థులంతా ఆర్థికంగా, సామాజికంగా వెనుకబాటుతనంతో ఉన్నా భారతీయ సంస్కృతి, సంప్రదాయల పరిరక్షణకు కృషి చేస్తున్నారు. దేశ వారసత్వ సంపద భావితరాలకు అందించాలనే తపనతో ముందుకుసాగుతున్నారు. భరతమాతను గ్రామదేవతగా, ఇష్టదైవంగా కులదైవంగా కొలుస్తూ విలువల పరిరక్షణకు పాటుపడుతున్నారు.

ఆలయ నేపథ్యం

స్వాతంత్ర్యోద్యమం ముమ్మరంగా సాగుతున్న రోజులవి. 1942 క్విట్‌ఇండియా ఉద్యమం జరుగుతున్న సమయం. ఉద్యమంపై చైతన్యం తెచ్చేందుకు ఉద్దానప్రాంత ఉద్యమకారులు కపాసుకుద్ది గ్రామంలో తల దాచుకున్నారనే సమాచారం ఆంగ్లేయులకు తెలిసింది. దీంతో గ్రామం వైపు దండెత్తేందుకు బ్రిటిష్‌సైన్యం పయనమయ్యారు. బ్రిటిష్ వారిని ఎదురించేందుకు ఎలాంటి ఆయుధ సంపత్తి గ్రామస్థుల వద్ద లేదు. తప్పించుకుందామంటే చుట్టూ సముద్రం, మరోవైపు సైనికులు. ప్రాణాలొడ్డి పోరాడేందుకు పురుషులంతా సిద్ధపడ్డారు. ఇదే సమయంలో మహిళలంతా తమను ఈ ఉపద్రవం నుంచి కాపాడాలంటూ భరతమాతను వేడుకొని పూజలు చేశారు. ఈ తరుణంలో గ్రామానికి విచ్చేస్తున్న బ్రిటిష్ సైన్యానికి ఉద్యమకారులు గ్రామంలో లేరంటూ సమాచారంతో వెనుదిరిగిన వైనంతో గ్రామస్థులంతా ఊపిరి పీల్చుకున్నారు. ఈ సంఘటనతో భరతమాత తమను కాపాడిందని వీరంతా విశ్వసించారు. ఇంకోసారి కనీస వైద్యసదుపాయాలు లేని రోజులలో కలరా వంటి అంటువ్యాధులతో ప్రజలంతా అతలాకుతలమైన నేపథ్యంలో భరతమాత తమను కాపాడిందని అంతా నమ్మారు. అనంతరం 1947 ఆగస్టు 22న గ్రామం నడిబొడ్డున అమ్మవారి విగ్రహాన్ని నెలకొల్పి ప్రతిష్ఠించారు. అనంతరం చిన్నపాటి పూరిపాక, క్రమేణ ఆలయనిర్మాణం చేశారు. తమకు ఏకష్టం వచ్చినా ఆపదలు తొలగించాలని మొక్కులు తీర్చుకుంటారు. నిత్యం పూజలతో పాటు ప్రతీ గురువారం ప్రత్యేక పూజలు చేస్తారు. ఆగస్టు 22న అంగరంగవైభవంగా వార్షిక ఉత్సవాలు నిర్వహించి ఊరంతా సంబరంలా జరుపుతారు. తమ గ్రామంలోని భారతమాత ఆలయం దేశంలోనే అరుదైనదిగా గ్రామస్థులంతా చెబుతారు.



భారతమాత ఆలయం


భారతమాతకు సామూహిక పూజలు (దాచిన చిత్రం)

భావితరాలకు గొప్ప సంస్కృతి



భావితరాలకు దేశ సంస్కృతి, సంప్రదాయాలు అందించాలన్నదే మా ఉద్దేశం. ఆంగ్లేయుల పాలన నుంచి విముక్తి కలిగించేందుకు ఎందరో మహానుభావులు ప్రాణత్యాగాలు చేశారు. అమరవీరుల త్యాగాలు మననం చేసుకుని నేటితరానికి వారసత్వ సంపద అందివ్వడంలో భాగమే భరతమాత ఆలయం. తమకు ఎలాంటి ఆపదలు వాటిల్లకుండా భారతమాత రక్షిస్తుందన్నదే మా విశ్వాసం.
– బడే.జగ్గారావు, సర్పంచి, కపాసుకుద్ది

మొక్కల సంరక్షణతోనే పర్యావరణ పరిరక్షణ


పాలవలసలో మొక్కలు నాటుతున్న దృశ్యం


పాలవలస (సోంపేట), న్యూస్‌టుడే: ప్రతిఒక్కరూ రెండేసి మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణలో తమవంతు పాత్ర పోషించాలని వక్తలు పేర్కొన్నారు. సోమవారం పాలవలసలో స్థానిక యువత మొక్కలు నాటారు. పాఠశాలల ఆవరణ, వీధుల్లో మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యతలను స్థానికులకు అప్పగించారు. మొక్కల ప్రాధాన్యత వివరిస్తూ విద్యార్థులు, యువత నినాదాలు చేశారు. కార్యక్రమంలో గ్రామప్రతినిధులు ఎం.శంకరరావు, పి.చంద్రశేఖర్, కే శ్రీనివాసరావు, ఎన్.భాస్కరరావు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

దేశభక్తిని చాటేలా రంగవల్లులు

ఇచ్ఛాపురం, న్యూస్‌టుడే: దేశవ్యాప్తంగా ఉన్న ప్రముఖ కట్టడాలు, జాతి గౌరవాన్ని ఇనుమడింపజేసే అంశాలతో విద్యార్థులు దిద్దిన రంగవల్లులు ఆకట్టుకున్నాయి. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం రత్తకన్న శ్రీవినాయక విద్యానికేతన్ పాఠశాలలో రంగవల్లుల పోటీ నిర్వహించారు. పాఠశాల కార్యదర్శి జి.కోకిల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. పాఠశాల అధ్యక్షుడు జి.కృష్ణమూర్తి, విద్యార్థులు వనిత, అనిత, బాలరాజు, దీక్ష, యోగిత, వినోదిని, హేమ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


రంగవల్లులు దిద్దుతున్న విద్యార్థినులు

ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత


కంచిలి: ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే అశోక్


కంచిలి, న్యూస్‌టుడే : ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత కలుగుతుందని శాసన సభ్యుడు బెందాళం అశోక్ అన్నారు. సోమవారం కంచిలి శ్రీరాధాకృష్ణ మందిరంలో నిర్వహించిన కృష్ణాష్టమి వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో గీతాలాపనలు, చిన్నారుల నృత్య ప్రదర్శనలు, అన్నసమారాధన, ప్రత్యేక పూజలు, ఉట్టికొట్టే కార్యక్రమం చేపట్టారు. పూజల్లో ఏఎంసీ ఛైర్మన్ బి.కురయ్య, ఎంపీపీ ఇప్పిలి లోలాక్షి, యాదవ సంఘం ప్రతినిధులు, నాయకులు ఎన్.రామారావు, ఎన్.నరేంద్ర, కె.ఈశ్వరరావు, జగదీష్ పట్నాయక్, కామేష్ రెడ్డి, కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

ఎస్.ఆర్.సి.పురంలో..

ఎస్.ఆర్.సి.పురం(కంచిలి), న్యూస్‌టుడే : ఎస్.ఆర్.సి.పురం కంచమ్మతల్లి ఆలయ ప్రాంగణంలో ఉన్న రాధాకృష్ణ మందిరంలో కృష్ణాష్టమిని పురస్కరించుకుని ప్రత్యేక పూజలు చేపట్టారు. సోమవారం ఆలయం వద్ద భజన, గీతా పారాయణం, నారాయణసేవ తదితర ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

కిడ్నీవ్యాధి నివేదిక బహిర్గతం చేయాలి

రైతు సంఘం నాయకుల డిమాండ్


మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే లల్లూ తదితరులు

కవిటిగ్రామీణం, న్యూస్‌టుడే : ఉద్దానంలోని ప్రధాన పంటలే కిడ్నీవ్యాధికి మూలాలని ఆరోపిస్తున్న ఆంధ్ర విశ్వవిద్యాలయం పరిశోధన నివేదిక తక్షణం బహిర్గతం చేయాలని రైతు సంఘ నాయకులు డిమాండ్ చేశారు. మాజీ ఎమ్మెల్యే లల్లూ ఆధ్వర్యంలో రైతు సంఘ నాయకులు కవిటిలో సోమవారం సమావేశమయ్యారు. విశ్వవిద్యాలయ పరిశోధనపై ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాయకులు పి.కళ్యాణచక్రవర్తి, పి.నీలాచలం, శ్యాంపురియా, ఎ.మధు, బి.కృష్ణారావు తదితరులు మాట్లాడారు. నివేదిక ఫలితాలు ప్రభుత్వం ధ్రువీకరించి తర్వాత వెల్లడించాలని కానీ పరిశోధనసంస్థలు ఏకపక్షదోరణితో బహిర్గతం చేయడం సరికాదన్నారు. వ్యాధికి కారణం ఏదో ఒక అంశం అని చెప్పాలి కానీ ప్రధాన పంటలు, నీరు, బాక్టీరియా అంటూ ప్రజలను భయాందోళనలకు గురి చేయకూడదన్నారు. పరిశోధన చేస్తున్న విద్యార్థుల అర్హతలపై కూడా అనుమానం ఉందని ఆరోపించారు.

పాఠశాల అభివృద్ధికి ఆర్థిక సాయం

కర్తలిపాలెం (సోంపేట), న్యూస్‌టుడే: కర్తలిపాలెం ఆదర్శ ప్రాథమిక పాఠశాల అభివృద్ధికి తమవంతుగా స్థానికులు ఆర్థిక సాయం చేశారు. సోమవారం ప్రధానోపాధ్యాయుడు పి.గడ్డయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో గ్రామానికి చెందిన తిరుమలరావు, ఎం.బాబూరావులు రూ.30 వేలు అందజేశారు. ఆ నగదుతో కంప్యూటర్ సీపీయూ, డిజిటల్ ప్రొజెక్టర్ కొనుగోలు చేయాలని సూచించారు. సర్పంచి పాపారావు, గ్రామీణ నీటిసరఫరా ఏఈ సంతోష్, ఉపాధ్యాయులు అప్పారావు, దాలిబందు, సంతోష్, ప్రవీణ్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.


ప్రధానోపాధ్యాయుడికి నగదు అందజేస్తున్న తిరుమలరావు

ఇచ్ఛాపురం

ఎమ్మెల్యే డైరీ

ఇచ్ఛాపురం, న్యూస్‌టుడే: ఇచ్ఛాపురం శాసనసభ్యుడు డా.బెందాళం అశోక్ మంగళవారం ఉదయం 9 గంటలకు కవిటి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోనూ, పది గంటలకు సోంపేట తహసీల్దారు కార్యాలయంలో జరిగే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొంటారు.

కనులపండువగా కృష్ణాష్టమి వేడుకలు



రాజపురంలో భక్తుల తిరువీధులు

కవిటిగ్రామీణం, న్యూస్‌టుడే : శ్రీకృష్ణ జన్మాష్టమిని సోమవారం మండలంలోని అన్నివర్గాల ప్రజలు కనులపండువగా నిర్వహించుకున్నారు. రాజపురంలో చిన్నారులు శ్రీకృష్ణుడి వేషధారణలో గేయాలు ఆలపిస్తూ తిరువీధులు నిర్వహించారు. కవిటిలో సెవన్ టు సెవన్ ఆధ్వర్యంలో ఉట్టికొట్టే పోటీలు చేపట్టారు. కృష్ణమందిరం, పాండురంగ ఆలయంలో భజనలు, అన్నదాన కార్యక్రమాలు చేశారు.

కవిటి, న్యూస్‌టుడే : శ్రీకృష్ణ జన్మాష్టమిని పురస్కరించుకుని సోమవారం మండల కేంద్రమైన కవిటిలో వేడుకలు నిర్వహించారు. ఆర్.ఎస్.ఎస్. శాఖ, సమరసత సేవాసమితి ఆధ్వర్యంలో ఉట్టికొట్టారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు, యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

సన్యాసిపుట్టుగ(కవిటి), న్యూస్‌టుడే : సన్యాసిపుట్టుగలో మహిళలు సోమవారం కుంకుమ పూజలు చేశారు. శ్రీకృష్ణాలయంలో రోజంతా ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించారు. ఉద్దానం కళాకారులతో సంగీత భజనల కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. సాయంత్రం ఊయల సేవ చేశారు. పురుషోత్తం, శ్యామసుందర సిద్ధాంతి, చలపతి, ఈశ్వరరావు, భీష్మారావు తదితరుల పర్యవేక్షణలో కార్యక్రమాలు నిర్వహించారు.

సోంపేట, న్యూస్‌టుడే: సోంపేట, బారువలతోపాటు గ్రామీణ ప్రాంతాల్లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు నిర్వహించారు. వివిధ పాఠశాలల్లో చిన్నారులు చిన్నికృష్ణుని వేషధారణతో అలరించారు. ఉట్టికొట్టే కార్యక్రమాన్ని చేపట్టారు. సోంపేట వివేకానంద విద్యాకేంద్రం శిశుమందిర్‌లో కృష్ణాష్టమి వేడుకలు కరస్పాంటెండెంట్ కొత్తకోట కృష్ణారావు, ప్రధానోపాధ్యాయుడు బల్ల వల్లభరావుల ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. సాయంత్రం సోమేశ్వర ఆలయం వద్ద నటరాజ నాట్య మండలి ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు. సోంపేట గీతామందిరం వద్ద ప్రత్యేక పూజలు, ఆధ్యాత్మిక ప్రసంగాలు, భగవద్గీత పఠనం జరిగింది. సోంపేట రామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో భగవద్గీత పఠనం, విశేష పూజలు నిర్వహించారు.

ఇచ్ఛాపురం, న్యూస్‌టుడే: ఇచ్ఛాపురంలోని పురాతన కృష్ణ మందిరాల్లో సోమవారం వేడుకలు నిర్వహించారు. ఒడియా సంప్రదాయాన్ని అనుసరించి, ఉదయం అభిషేకాలు, అలంకరణ పూజలు జరిపారు. సాయంత్రం ఊయల సేవ, ఆరాధన, కీర్తనాలాపనలు నిర్వహించి కృష్ణప్రసాదాన్ని అందజేశారు. కోట, కంచ్రవీధుల్లోనూ వేడుకలు నిర్వహించారు.

సన్యాసిపుట్టుగ (ఇచ్ఛాపురం), న్యూస్‌టుడే: సన్యాసిపుట్టుగ, ఈదుపురం గ్రామాల్లో సోమవారం శ్రీకృష్ణ జన్మాష్టమి నిర్వహించారు. అనంతరం శ్రీకృష్ణ జనన ఘట్టాన్ని ఊయలలో వేసి పాటలు పాడారు.



కవిటిలో ఉట్టి కొడుతున్న చిన్నారులు



ఆటపాటలతో చిన్నారులు..

వేంకటేశ్వర ఆలయంలో నేడు..

సోంపేట, న్యూస్‌టుడే: వైభవ వేంకటేశ్వర ఆలయంలో నేడు (మంగళవారం) శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు నిర్వహించనున్నట్లు సేవా ట్రస్ట్ ఛైర్మన్ పొందూరు తిరుపతి తెలిపారు. ఈ సందర్భంగా ఉట్లోత్సవం, గోపూజ, ఇతర పూజా కార్యక్రమాలు ఉంటాయన్నారు.

ఉద్దానం మంచినీటి సరఫరా వేళలు

సోంపేట, న్యూస్‌టుడే: ఉద్దానం మంచినీటి సరఫరా పథకం ద్వారా ఇచ్ఛాపురం, పలాస నియోజకవర్గాలకు మహేంద్రతనయ సోర్స్ ఆధారంగా ఫేజ్- 1, ఫేజ్-2 కేంద్రాల ద్వారా మంగళవారం ఉదయం 6.30 గంటల నుంచి 8 గంటల వరకు, సాయంత్రం 5 గంటల నుంచి 6 గంటల వరకు నీటి సరఫరా చేస్తామని ఉద్దానం ప్రాజెక్టు ఏఈఈ కె. రమేష్‌బాబు తెలిపారు.

ఇచ్ఛాపురంలో..

ఇచ్ఛాపురం, న్యూస్‌టుడే: ఇచ్ఛాపురంలోని శ్రీవెంకట సిద్ధభైరవి గ్యాస్ ఏజెన్సీ ద్వారా మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని సంస్థకు సెలవు. దీంతో గ్యాస్ సరఫరా ఉండదని సంస్థ ప్రతినిధి వజ్రపు వెంకటేష్ తెలిపారు.

ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి



సమావేశంలో మాట్లాడుతున్న పార్టీ పట్టణ అధ్యక్షుడు ధర్మారావు

గాంధీపార్కు (ఇచ్ఛాపురం), న్యూస్‌టుడే: ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతోందని వాటిని ప్రజల్లోకి తీసుకెళ్లి, రాబోయే ఎన్నికల్లో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు కాళ్ల ధర్మారావు కార్యకర్తలకు సూచించారు. సోమవారం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో పలు తీర్మానాలు చేశారు. పార్టీ శిక్షణ తరగతులకు తప్పనిసరిగా హాజరు కావాలన్నారు. త్వరలోనే బూత్ కమిటీలను వేయనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో పార్టీ ప్రధాన కార్యదర్శి నందికి జాని, ఉపాధ్యక్షుడు పత్రి తవిటయ్య, నాగరాజుపాత్రో, జిల్లా తెలుగుయువత ప్రధాన కార్యదర్శి చాట్ల తులసీదాసురెడ్డి, పట్టణ తెలుగు మహిళాధ్యక్షురాలు ఆశి లీలారాణి, పట్టణ తెలుగు యువత అధ్యక్ష, కార్యదర్శులు చాట్ల లోహిదాసు, మహమ్మద్ జిలానీ, సూపర్‌బజార్ అధ్యక్షుడు కొండా శంకరరెడ్డి, ఆసుపత్రి కమిటీ అధ్యక్షుడు గుజ్జు జగన్నాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మండల సమస్యలపై తీర్మానం: మండల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను నియోజకవర్గ కమిటీ దృష్టికి తీసుకెళ్లేందుకు తీర్మానాలు చేశారు. అరకబద్ర వద్ద వంతెన, బెన్నుగానిపేట రహదారి, కేశుపురం వద్ద కాజ్‌వే వంతెన, డొంకూరు వంతెన పునర్నిర్మాణం తదితర అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దక్కత డిల్లీరావు, జడ్పీటీసీ సభ్యుడు అంబటి లింగరాజురెడ్డి, ఏఎంసీ అధ్యక్షుడు సాడి సహదేవురెడ్డి, దక్కత కామేష్, పద్మనాభం, దీనబంధు, ఎం.నారాయణరెడ్డి, డిల్లేశ్వరరావు, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

విపక్షాల ప్రచారాన్ని తిప్పికొట్టాలి

బెజ్జిపుట్టుగ(కవిటి), న్యూస్‌టుడే: విపక్షాల ప్రచారాన్ని తిప్పికొట్టాలని జడ్పీటీసీ మాజీ సభ్యుడు పి.కృష్ణారావు అన్నారు. బెజ్జిపుట్టుగ, వరకలో సోమవారం తెదేపా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణారావు మాట్లాడుతూ ప్రతిపక్ష పార్టీగా వైకాపా పూర్తిగా విఫలమైందన్నారు. ఉనికిని చాటుకోవడానికే అసత్య ఆరోపణలు చేస్తుందని విమర్శించారు. సర్పంచి ఎం.కృష్ణారావు, పరిశీలకులు టి.హరనాథ్, తెదేపా కార్యకర్తలు ఎస్.సుధాకర్, పి.నారాయణమూర్తి, ఎస్.సత్యన్నారాయణ, టి.శేషగిరి, కె.కేశవరావు, ఆర్.మెహనరావు తదితరులు పాల్గొన్నారు.

సరస్వతిదేవి విగ్రహావిష్కరణ

ఇన్నేసుపేట (ఇచ్ఛాపురం), న్యూస్‌టుడే: ఇన్నేసుపేట మండల ప్రాథమిక పాఠశాల ఆవరణలో సరస్వతి దేవి విగ్రహాన్ని సోమవారం మండల విద్యాధికారి కురమాన అప్పారావు ఆవిష్కరించారు. గ్రామానికి చెందిన ఆశి కృష్ణారెడ్డి విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. విగ్రహావిష్కరణ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కంబాల చంద్రశేఖర్ అధ్యక్షత వహించగా, ఎంఈఓ అప్పారావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. గ్రామస్థుల తోడ్పాటుతోనే పలు ప్రభుత్వ పాఠశాలలు ప్రగతి పథంలో సాగుతున్నాయని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు ఈ కృష్ణారెడ్డి, యాదవరెడ్డి, పరశురాం, సారధిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఇన్నేసుపేట పాఠశాల వద్ద సరస్వతిదేవి విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎంఈఓ

3వ పేజీ తరువాయి

ప్రతిభావంతులకు పురస్కారాలు

జిల్లా పంచాయతీ అధికారి

175. ఎస్. ఉమాపతి, జూనియర్ సహాయకులు, శ్రీకాకుళం
176. బి. పాపారావు, డ్రైవర్, శ్రీకాకుళం
177. జి. కృష్ణంరాజు, ఆఫీసుసబార్డినేట్, శ్రీకాకుళం
178. జి. వి. రవికుమార్, ఈవోపీఆర్డీ, పోలాకి
179. జి. అప్పలనాయుడు, పంచాయతీ కార్యదర్శి, పొగిరి, రాజాం

రహదారులు, భవనాల శాఖ

180. కె. జాన్. వైక్లిఫ్, డిప్యూటీ ఈఈ, పాలకొండ

పంచాయతీరాజ్

181. . జి. రమేశ్, ఏఈ, టెక్కలి
182. కె. హేమలత, ఏఈఈ, ఎచ్చెర్ల

ఎక్సైజ్ శాఖ

183. బి. శ్రీనివాసులు, ఏపీఅండ్ఈఎస్, శ్రీకాకుళం
184. ఎస్. వి. రమణమూర్తి, పీఅండ్ఈఐ, శ్రీకాకుళం
185. కె. సింహాచలం, పీఅండ్ఈసీ, శ్రీకాకుళం

ఐటీడీఏ, సీతంపేట

186. కె. కసవయ్య, ఏపీవో, సీతంపేట
187. కె. నాగేశ్వరరావు, ఆఫీసుమేనేజర్, సీతంపేట
188. వై. సతీశ్‌కుమార్, డీపీవో, సీతంపేట

అగ్నిమాపక శాఖ

189. కె. శ్రీనుబాబు, స్టేషన్ ఫైర్ ఆఫీసర్, శ్రీకాకుళం
190. పి. చక్రధరరావు, డ్రైవర్, శ్రీకాకుళం
191. డి. సత్యనారాయణ, ఫైర్‌మెన్, శ్రీకాకుళం
192. ఎ. భీమరాజు, ఫైర్‌మెన్, నరసన్నపేట

గనుల శాఖ, టెక్కలి

193. జి. రవికుమార్, రాయల్టీ ఇన్‌స్పెక్టర్, టెక్కలి

పీవో, టీసీపీసీ

194. జి. జగ్గు నాయుడు, ట్రేడల్ ఆపరేటర్, ఎచ్చెర్ల

శ్రీకాకుళం నగరపాలక సంస్థ

195. ఎస్. జగదీశ్వరి, గ్రాడ్యుయేట్ అసిస్టెంట్ ఇంజనీర్, శ్రీకాకుళం
196. జె. శంకరరావు, డిప్యూటీఈఈ, శ్రీకాకుళం
197. సిహెచ్. పద్మావతి, బిల్లుకలెక్టర్
198. జి. విజయకుమార్, టౌన్‌ప్లానింగు సర్వేయర్
199. ఎస్. ఉగాది, పబ్లిక్ హెల్త్‌మేస్త్రి
200. ఎం. గిరి, డ్రైన్ క్లీనర్

జిల్లా కో-ఆపరేటివ్ ఆఫీసర్

201. వై. మోహన్‌రావు, సీనియర్ ఇనస్పెక్టర్

పట్టు పరిశ్రమ శాఖ

202. ఎం. అసిరినాయుడు, టెక్నికల్ అసిస్టెంట్

డ్రగ్స్ కంట్రోల్

203. ఎ. లావణ్య, డ్రగ్ ఇనస్పెక్టర్, టెక్కలి

వ్యవసాయ మార్కెటింగు శాఖ

204. ఎన్. వైకుంఠరావు, యూడీసీ, ఆమదాలవలస

పీడీ డీఆర్‌డీఏ

205. బి. రవికుమార్, డీపీఎం,
206. కె. కల్యాణచక్రవర్తి, జిల్లా రిసోర్స్‌పర్సన్
207. డివిసుబ్బయ్యనాయుడు, ఏపీఎం, లావేరు
208. బి. వి. వి. ఎస్. దొర, అకౌంట్స్ అధికారి, శ్రీకాకుళం

జిల్లా స్పోర్ట్స్ అథారిటీ

209. ఎం. ఉమామహేశ్వరరావు, బాక్సింగ్ కోచ్

మహిళా శిశు సంక్షేమం

210. సీహెచ్ జాన్సీబాయ్, ఏసీడీపీఓ
211. ఎ. శ్రీనివాసరావు, సీనియర్ సహాయకులు
212. పి. పల్లవి, అంగన్‌వాడీ వర్కర్, పుక్కళ్లపేట
213. ఐ. జనార్దన్‌రావు, సోషల్ వర్కర్

వికలాంగుల సంక్షేమ శాఖ

214. ఎం. రత్నాభాయ్, మేట్రిన్, శ్రీకాకుళం
215. ఎం. వి. రమణ, హెల్పర్, శ్రీకాకుళం

నేషనల్ చైల్డ్ లేబర్ ప్రాజెక్టు

216. జె. శ్రీనివాసరావు, ఫీల్డ్ ఆఫీసర్, శ్రీకాకుళం

ఎస్ఈ.. ఏపీ ట్రాన్స్‌కో

217. ఎస్. మన్మథరావు, ఏడీఈ, శ్రీకాకుళం
218. ఎం. శ్రీనివాసరావు, ఏఈఈ, శ్రీకాకుళం

ఎస్ఈ.. ఏపీఈపీ డీసీఎల్

219. బి. సాంబశివరావు, అసిస్టెంట్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజినీర్, శ్రీకాకుళం
220. పి. ఫణికుమార్, ఏఈ, ఐటీడీఏ, టెక్కలి
221. బి. శ్రీనివాసరావు, ఇనుస్ట్రుమెంటు మెకానిక్,
222. బి. వి. ఎం. పి. కుమార్, అడిషనల్ ఏఈ, శ్రీకాకుళం రూరల్
223. బి. చంద్రశేఖర్, ఎ. ఎల్. ఎం. భామిని
224. బి. రమణ, సైరాంగ్, శ్రీకాకుళం

బీసీ సంక్షేమశాఖ

225. కె. ప్రసాదరావు, వసతిగృహ సంక్షేమ అధికారి, జి. ఆర్. పురం
226. కె. పాపారావు, వసతిగృహ సంక్షేమ అధికారి, లావేరు
227. పి. ఆర్. ఎస్. డి. ప్రసాద్, వసతిగృహ సంక్షేమ అధికారి, నిమ్మాడ

ఆహార నియంత్రణ అధికారి

228. కె. కూర్మనాయకులు, ఫుడ్‌సేఫ్టీ అధికారి, శ్రీకాకుళం

జలవనరులశాఖ

229. కె. రాజేశ్‌కుమార్, ఏఈ, వీరఘట్టం
230. సీహెచ్. సన్నాలరావు, జూనియర్ టెక్నికల్ అధికారి, శ్రీకాకుళం

వంశధార

231. బి. శేఖర్‌రావు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు, టెక్కలి
232. ఐ. శ్రీవిద్య, ఏఈఈ, డిజైన్స్

చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్

233. వి. ఎస్. ఎస్. ఎల్. ప్రసన్న, డిప్యూటీ డైరెక్టర్, శ్రీకాకుళం
234. బి. బోగేశ్వరరావు, ఏఎస్వో, మందస
235. కె. శ్రీనివాసరావు, ఏఎస్వో, సరుబుజ్జిలి

ఎస్ఈ టీటీపీఆర్ సర్కిల్, విజయనగరం

236. జె. శ్రీనివాసరావు, డిప్యూటీ ఈఈ, రాజాం
237. ఆర్. సింహాచలం దొర, ఏఈ, రాజాం
238. ఎల్. శివప్రసాద్, టెక్నికల్ ఆఫీసర్, రాజాం

గ్రామీణ నీటి సరఫరా విభాగం

239. బి. మల్లిఖార్జునరావు, డిప్యూటీ ఈఈ, పాలకొండ
240. కె. రమేశ్ బాబు, ఏఈఈ, పాలకొండ
241. జి. మధుసూదన్‌రావు, ఏఈఈ, శ్రీకాకుళం

ఏపీఈడబ్ల్యూఐడీసీ

242. ఎ. సునీల్‌కుమార్, ఏఈ

గృహ నిర్మాణ సంస్థ

243. పి. శ్రీనివాసరావు, ఈఈ, శ్రీకాకుళం
244. జి. నారాయణ, ఈఈ, రూరల్ డివిజన్
245. జి. రామ్మూర్తి, డిప్యూటీ ఈఈ, శ్రీకాకుళం డివిజన్

వ్యవసాయ శాఖ

246. జి. సత్యవతి, ఏడీ, నరసన్నపేట
247. కె. చంద్రరావు, ఏడీ, రణస్థలం
248. డి. విజయభాస్కర్, వ్యవసాయ అధికారి, జలుమూరు
249. పి. సునీల్, ఎంపీఈవో, గార

లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్

250. బి. రాధాకృష్ణరావు, డీజీఎం, ఆంధ్రా బ్యాకు
251. ఎస్. వెంకటేశ్వర శాస్త్రి, చీఫ్ మేనేజర్, ఆంధ్రా బ్యాంకు
252. ఎ. చక్రధరరావు, బ్రాంచి మేనేజర్, ఏపీజీవీబీ, మురపాక
253. సీహెచ్. సుజాత, రూరల్ డవలప్‌మెంటు ఆఫీసర్, ఆంధ్రా బ్యాంకు, జి. సిగడాం
254. జె. నాగేంద్రుడు, చీఫ్ మేనేజర్, బ్యాంకు ఆఫ్ బరోడా, శ్రీకాకుళం

సామాజిక అటవీశాఖ

255. జె. మీనబాబు, ఎఫ్ఎస్వో, బారువా సెక్షన్
256. పి. వి. శాస్త్రి, డిప్యూటీ రేంజ్ ఆఫీసర్, మందస
257. కె. పి. సుదర్శనం, సూపరింటెండెంట్, శ్రీకాకుళం

వ్యవసాయ కళాశాల, నైరా

258. డాక్టర్ ఆర్. అంకయ్య, అసోసియేట్ డీన్
259. బి. మీనాక్షి, పరిపాలన అధికారి,

వాణిజ్య పన్నులు

260. జి. రాణిమోహన్, సహాయ కమిషనర్, శ్రీకాకుళం
261. కె. వెంకటరమణ, డిప్యూటీ అసిస్టెంటు కమిషనర్, శ్రీకాకుళం

ఉద్యానవన శాఖ

262. బి. ఝాన్సీరాణి, ఉద్యానవన అధికారి పాతపట్నం
263. పీఎస్ఎస్. గుప్తా, పర్యవేక్షకులు, శ్రీకాకుళం

కృషి విజ్ఞాన కేంద్రం

264. డి. అనిల్ కుమార్, శాస్త్రవేత్త, కృషి విజ్ఞాన కేంద్రం

స్వచ్ఛంద సంస్థలు

265. మంత్రి వెంకటస్వామి, సామాజిక సేవ
266. ఎన్. పార్వతీశం, సామాజిక సేవ

ఇండియన్ రెడ్‌క్రాస్

267. సి. వి. నాగజ్యోతి, ప్రెసిడెంట్, వెల్ఫేర్ అండ్ సర్వీస్ సొసైటీ, శ్రీకాకుళం
268. కె. దుర్గా శ్రీనివాస్, ఎంవీఆర్ వెల్ఫేర్ అండ్ సర్వీస్ సొసైటీ, శ్రీకాకుళం
269. పి. సూరిబాబు, ఆర్గనైజర్, సుందర సత్సంగ్
270. శ్రీశివానీ ఇంజినీరింగు కళాశాల, చిలకపాలెం
271. సీహెచ్. జగన్నాధరావు, ఐటెక్నీషియన్,
272. కె. సత్యనారాయణ, ఆర్ఆర్‌సి. కో-ఆర్డినేటర్

స్వాతంత్ర్య వేడుకలకు ముమ్మర ఏర్పాట్లు

● పరిశీలించిన అధికారులు ● జాగిలాలతో తనిఖీలు ● సిద్ధమవుతున్న శకటాలు

బలగ (శ్రీకాకుళం), న్యూస్‌టుడే: పంద్రాగస్టు వేడుకలకు కేఆర్ మైదానం ముస్తాబవుతోంది. జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి పితాని సత్యనారాయణ రానున్న ఈ సంరంభానికి అన్ని ఏర్పాట్లు ముమ్మరమయ్యాయి. జెండా వందన ప్రాంగణాన్ని అత్యంత సుందరంగా తీర్చిదిద్దారు. మైదానాన్ని జేసీబీతో చదును చేసి, గోతులను మట్టితో పూడ్చారు. అదేవిధంగా వివిధ స్టాళ్ల ఏర్పాటుకు సంబంధించి సంబంధిత శాఖల సిబ్బంది ఇప్పటికే ఇక్కడికి చేరుకున్నారు. వివిధ శాఖల అభివృద్ధిని తెలిపేలా రూపుదిద్దిన శకటాలు ప్రత్యేక ఆకర్షణ కానున్నాయి. ఇప్పటికే మైదానం మొత్తం పోలీసు బృందాలు కలియదిరిగాయి. సన్నాహక ప్రదర్శనలు చేశాయి. పోలీసు జాగిలాలు నిశితంగా తనిఖీ చేశాయి. ఉదయం తొమ్మిది గంటలకు ప్రారంభమయ్యే వేడుకలకు సంబంధించి పోలీసు, రెవెన్యూ, మున్సిపల్ శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నాయి. మొత్తంగా అయిదుగురు సీఐలు, ఎనిమిది మంది ఎస్సైలు, 130 మంది పోలీసులు బందోబస్తు నిర్వహిస్తున్నారు. ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకున్నారు. స్టేడియాన్ని పరిశీలించిన వారిలో డీఎస్‌డీఓ బి. శ్రీనివాసరావు, మున్సిపల్ ప్రజారోగ్య అధికారి ధవళ భాస్కరరావు, పశుసంవర్ధక శాఖ జేడీ ఎం. వెంకటేశ్వర్లు, ఏఆర్ సిబ్బంది కోటేశ్వరరావు, రవికుమార్, రెవెన్యూ యంత్రాంగం ఉన్నారు.



పోలీసు జాగిలంతో తనిఖీ నిర్వహిస్తున్న పోలీసులు

జేసీ-2 పరిశీలన

పంద్రాగస్టు సందర్భంగా స్టేడియంలో జరుగుతున్న ఏర్పాట్లను జేసీ-2 పి. రజనీకాంతరావు, డీఎస్పీ భార్గవ రావునాయుడు పరిశీలించారు. ఆయా పనులకు సంబంధించి సిబ్బందికి జేసీ-2 పలు సూచనలు చేశారు. సభా వేదికను, ప్రాంగణాన్ని తీర్చిదిద్దిన వైనం చూసి సంతృప్తి చెందారు. స్టాళ్ల ఏర్పాట్లకు సంబంధించిన సమాచారాన్ని ఆరా తీశారు. డీఎస్పీ సైతం సిబ్బందికి పలు సూచనలు ఇచ్చారు.



పోలీసు బందోబస్తు ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న డీఎస్పీ భార్గవనాయుడు

పరిసర ప్రాంతాలపై నిఘా

సభా ప్రాంగణాన్ని పోలీసు జాగిలాలు తనిఖీ చేశాయి. అదేవిధంగా పలుమార్లు పోలీసు సిబ్బంది కూడా కలియతిరిగి బందోబస్తుకు సంబంధించి పలు విషయాలపై చర్చించారు. మొత్తంగా 200 మంది సిబ్బంది పరిసర ప్రాంతాలపై నిఘా వేశారు. ట్రాఫిక్‌కు సంబంధించి డీఎస్పీ సిబ్బందితో చర్చించారు. మంత్రి రాక దృష్ట్యా ప్రధాన మార్గాన్ని శుభ్రపరిచారు. స్వాతంత్ర్య సమర యోధులను సన్మానించనున్న దృష్ట్యా వారి కోసం ప్రత్యేక గ్యాలరీ ఏర్పాటు చేశారు. ఎచ్చెర్ల ఏఆర్ సిబ్బంది సన్నాహక ప్రదర్శన చేశారు. వివిధ పాఠశాలల విద్యార్థులు ఇక్కడికి రానున్నందున వారి కోసం తాగునీటిని అందుబాటులో ఉంచారు.

ప్రత్యామ్నాయ ఏర్పాట్లు

వర్షం పడుతుందన్న అంచనాతో ముందస్తుగా అంబేడ్కర్ ఆడిటోరియంలో సాంస్కృతిక ప్రదర్శనలకు సంబంధించి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేశారు. ఆడిటోరియంలో సౌండ్ లైటింగ్‌తో సహా ప్రత్యేకంగా వేదికను తీర్చిదిద్దారు.

చికెన్ ధరలు

బ్రాయిలర్ (బ్యాగ్) లైవ్: 85; డ్రెస్‌డ్: 125; స్కిన్‌లెస్: 145; **వెన్‌కాబ్:** లైవ్: 87; డ్రెస్‌డ్: 122; స్కిన్‌లెస్: 144, **సుగుణ:** లైవ్ 90; డ్రెస్‌డ్: 131; స్కిన్‌లెస్: 153.

ఎలుగుబంటి దాడిలో వ్యక్తికి తీవ్ర గాయాలు

లోహరిబంద (మందస), న్యూస్‌టుడే: మందస మండలం లోహరిబందకు చెందిన రాపాక అప్పన్న (65)పై ఎలుగుబంటి దాడిచేసి తీవ్రంగా గాయపరచింది. సోమవారం జీడితోట పని పూర్తి చేసుకుని సాయంత్రం ఇంటికి వెళ్తుండగా మార్గమధ్యలో పొదల్లో దాగిఉన్న ఎలుగుబంటి అప్పన్నపై దాడికి పాల్పడింది. దాడిలో అప్పన్న ఎడమకాలు విరగడంతో పాటు శరీరమంతా తీవ్ర గాయాలయ్యాయి. బాధితుని 108 వాహనంలో పలాస ప్రభుత్వాసుపత్రికి తరలించారు. సమాచారం తెలుసుకుని ఆర్. ఐ. అమర్‌నాథ్ బాధితుని పరామర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.



చికిత్స పొందుతున్న అప్పన్న



పాతపట్నంలో....



శ్రీకాకుళంలో...



కొత్తూరులో ...



సోంపేటలో.....

గోకులకృష్ణా... గోపాలకృష్ణా

● వైభవంగా కృష్ణాష్టమి వేడుకలు ● విశ్వహిందూపరిషత్ ఆధ్వర్యంలోప్రదర్శన



సోంపేటలో.....



శ్రీకాకుళం: బొంతావారి వీధి కృష్ణార్జున మందిరంలో మహిళల కోలాటం



శ్రీకాకుళంలో చిన్నారుల వేషధారణ



రాజాంలో .....



శ్రీకాకుళం: విశ్వహిందూపరిషత్ ఆధ్వర్యంలో ర్యాలీ



రాధాకృష్ణుల విగ్రహం

శ్రీకాకుళం సాంస్కృతికం, న్యూస్‌టుడే: శ్రీకాకుళంలో విశ్వహిందూపరిషత్ ఆధ్వర్యంలో సోమవారం కృష్ణాష్టమి వేడుకలను వైభవంగా నిర్వహించారు. ఎల్‌బీఎస్ కాలనీలో కృష్ణం వందే జగద్గురుమ్ సంస్థ వేదికలో విశ్వహిందూపరిషత్ జిల్లాశాఖ నిర్వహణలో ధర్మపురి గౌరీశంకరశాస్త్రి ఉదయం శ్రీకృష్ణుని ప్రత్యేక పూజలు చేశారు. బాలబాలికల కృష్ణవేషధారణ పోటీలు, నృత్యాలు, సంకీర్తనల గానం, సామూహిక విష్ణు సహస్ర, లలిత సహస్ర నామపారాయణం, భజనలుజరిగాయి. కృష్ణం వందే జగద్గురుమ్ సంస్థ నుంచి భారీ ర్యాలీ నిర్వహించారు. కృష్ణం వందే జగద్గురుమ్ సంస్థ శ్రీనివాసరావు, బృందల ఆధ్వర్యంలో మేళతాళాలు, జానపద కళారూపాల ప్రదర్శనలు, భారతమాత వేషధారణ, భజనలతో ఊరేగింపు నిర్వహించారు. జిల్లా విద్యాశాఖాధికారి ఆబోతుల ప్రభాకరరావు ముఖ్య అతిథిగా పాల్గొని ఇటీవల నిర్వహించిన భగవద్గీత శ్లోకపఠనం విజేతలకు బహుమతులు అందజేశారు. విశ్వహిందూపరిషత్ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. రామకృష్ణమిషన్ స్వామీజీ యోగేశానందమహారాజ్, నాసిక్ రాధామాధవ పీఠాధిపతి మదన్‌గోపాల్‌దాస్, సమతానంద స్వామి, యోగానందభారతి, పరమేశ్వరానందగిరి స్వామి,మాతా త్యాగమయానంద, మౌనానంద భారతి,విశ్వహిందూపరిషత్ జిల్లా అధ్యక్షుడు జి.శివప్రసాద్, సమరసత ఫౌండేషన్ టి.పి.వి.జగన్నాథరావు, భజరంగ్‌దళ్ మధుసూదనరావు, ప్రతినిధులు ఫల్గుణరావు, ధర్మవరపు ఆచారి,జి. మోహనరావు, భాస్కరభట్ల శ్రీరామమూర్తి, ౨ పాల్గొన్నారు.



శ్రీకాకుళంలోని పి.ఎన్.కాలనీ సత్యసాయి మందిరంలో ...



ధర్మశాస్తాలయంలో



గారలో...

అదుపు తప్పి... అడ్డంగా తిరిగి



జాతీయ రహదారిపై భిన్నలమదనాపురం వద్ద అడ్డం తిరిగిన కంటైనరు

భిన్నలమదనాపురం (మందస), న్యూస్‌టుడే: జాతీయ రహదారిపై మందస మండలం భిన్నలమదనాపురం వద్ద సోమవారం నెల్లూరు నుంచి కోల్‌కతా వెళ్తున్న ఓ కంటైనరు అదుపు తప్పి రహదారికి అడ్డంగా తిరిగింది. ముందు భాగం డివైడర్‌పైకి వెళ్లింది. కొద్ది క్షణాల ముందు వ్యవసాయపనులకు వెళ్తున్న కూలీలు ఆ ప్రదేశంలోనే రహదారి దాటడంతో త్రుటిలో ప్రమాదం తప్పింది. రహదారిపై పక్కన ఆగి ఉన్న లారీని తప్పించబోయి లారీ అదుపు తప్పినట్లు స్థానికులు చెబుతున్నారు. ప్రమాదంలో డ్రైవరు, క్లీనరు సురక్షితంగా బయట పడ్డారు.



వెలగవాడలో ఆలయ గోపురంపై స్వాతంత్ర్య సమరయోధుల ప్రతిమలు

స్మరించుకుందాం..

జాతిపిత మహాత్మాగాంధీ 1927 డిసెంబరు2 జిల్లాకు వచ్చి మూడు రోజుల పాటు ఉండి ఇక్కడి ప్రజల్లో దేశభక్తి రగిలించి ఉద్యమబాట పట్టించారు. ఆ సమయంలో శ్రీకాకుళం పురపాలక మైదానంలో బహిరంగ సభలో ప్రజలను చైతన్య పరిచారు. గాంధీజీ పిలుపు మేరకు ఎందరో యోధులు ఆ ఉద్యమంలో పాలు పంచుకున్నారు. మన జిల్లా నుంచి పలువురు ఈ ఉద్యమంలో పాల్గొని ఉద్యమస్ఫూర్తిని రగిలించారు. ఆంగ్లేయులను ఎదిరించి చివరకు కారాగార జీవితం సైతం అనుభవించారు. వీరంతా చరిత్రలో తమకంటూ ప్రత్యేక స్థానం సంపాదించారు. 71వ స్వాతంత్ర్య దినోత్సవ శుభవేళ, మన శ్రీకాకుళం జిల్లా ఆవిర్భావ దినోత్సవమైన మంగళవారం జిల్లాకు చెందిన పలువురు స్వాతంత్ర్య సమర యోధులను మరోసారి స్మరించుకుందామా...




గరిమెళ్ల సత్యనారాయణ

నరసన్నపేట తాలూక గోనెపాడు గ్రామంలో జన్మించిన గరిమెళ్ల సత్యనారాయణ తన పాటలతో స్వాతంత్ర్య ఉద్యమ స్ఫూర్తిని పల్లెపల్లెకూ వినిపించారు. ఈయన రచించిన మాకొద్దీతెల్లదొరతనం... గేయం ప్రాచుర్యం పొందింది. అప్పట్లో ప్రతీ ఒక్కరి నోటా ఇదే పాట నానుతూ స్వాతంత్ర్య ఉద్యమంలో పాలుపంచుకునేలా చేసింది. చివరి రోజుల్లో పేదరికంతో ఇబ్బందులు పడుతుంటే కొందరు ఆయన వద్దకు వచ్చి మన పాలకులతీరుపై 'మాకొద్దీ నల్లదొరతనం' అంటూ పాటను రాయాల్సిందిగా కోరినా రాయనన్న దేశభక్తుడు.



సర్దార్ గౌతు లచ్చన్న

సర్దార్ గౌతు లచ్చన్న సోంపేట దరి బారువలో జన్మించిన సర్దార్ గౌతు లచ్చన్న రైతు నాయకుడిగా, బడుగు, బలహీన, రైతాంగ సమస్యలపై పోరాటాలు చేశారు. క్విట్ ఇండియా ఉద్యమంలో భాగంగా నౌపడలో నిర్వహించారు. దీంతో 1930లో ఈయన్ను ఆంగ్లేయులు జైలుకు పంపించారు. ఆంగ్లేయులపై నిర్భయంగా పోరాడినందుకు ఈయన 'సర్దార్'గా ప్రాచుర్యం పొందారు.



పొట్నూరు స్వామిబాబు

నరసన్నపేటలో స్వామిబాబు జన్మించారు. దేశభక్తుడు, వందేమాతరం ఉద్యమంలో కుటుంబసభ్యులతో సహా పాల్గొన్నారు. స్వరాజ్య ఉద్యమం, ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమాల్లో పాల్గొన్నారు.

కొత్తపల్లి పున్నయ్య

బారువలో జన్మించిన ఈయన క్విట్ఇండియాజాతీయ ఉద్యమంలో పాల్గొన్నారు.

మార్పు పద్మనాభం..

మందస మండలం చిన్నాల మదనాపురంలో జన్మించిన ఈయన 1930లో జరిగిన ఉప్పు సత్యాగ్రహంలోనూ చురుగ్గా పాల్గొన్నారు. 1942లో ఇచ్ఛాపురం నుంచి మద్రాస్ వరకు జరిగిన రైతు రక్షణ పాదయాత్రలో పాలుపంచుకున్నారు.



వీరగున్నమ్మ

మందస సమీపాన గుడరి రాజమణిపురం గ్రామంలో వీరగున్నమ్మ జన్మించారు. ఆంగ్లేయుల కాలంలో రైతులు పండించే పంటలో మూడవ వంతు భాగం కప్పం (పన్ను) కింద వసూళ్లు చేసేవారు. ఈ కప్పాన్ని రాజమణిపురం రైతులు ఎదుర్కొన్నారు. ఈ పోరాటంలో వీరగున్నమ్మ వీరోచితంగా ఆంగ్లసిపాయిలతో పోరాడింది. నిండు గర్భిణి అయినప్పటికీ వెన్నువంచక ఎదురునిచింది. చివరకు సిపాయిల తూటాలకు 1940 ఏప్రిల్ ఒకటిన బలై వీరగున్నమ్మగా చరిత్రలో నిలిచింది. రైతుల తరుపున ఎన్నో ఉద్యమాల్లో పాలుపంచుకుంది.

అడవిలో పిట్టల్లా ఉండాల్సివచ్చేది



కె.ముఖలింగం, సాయుధ రైతాంగ పోరాటం నాయకుడు

స్వాతంత్ర్యం రాకముందు అడవిలో పిట్టల్లా గిరిజనులు ఉండాల్సి వచ్చేది. ఆర్థికంగా, సామాజికంగా తీవ్ర ఇబ్బందులకు గురయ్యేవారు. బ్రిటిష్‌వారు, వ్యాపారులు, అటవీ అధికారులు, దోపిడీకి పాల్పడేవారు. వరి అన్నం అనేది దొరికేది కాదు. చిరుధాన్యాలు, దుంప, టెంక జాతులతో అంబలి తయారు చేసి జీవించాల్సి వచ్చేది. భయంభయంగా జీవనం గడిపేవారం. తర్వాత కాలంలో స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత కాస్త పరిస్థితుల్లో మార్పు వచ్చింది. 1969లో జరిగిన శ్రీకాకుళం సాయుధ రైతాంగ పోరాటంలో నేను కీలక పాత్ర పోషించాను. జైలు జీవితం అనుభవించా. భూమి, భుక్తి, విముక్తి కోసం పోరాడాం. పెత్తందారులు, దోపిడిదారులు, నాయుడులు, కరణాలను వ్యతిరేకించి ఉద్యమించాం. శ్రీకాకుళంలోని మొదలైన రైతులు పోరాటం.. బలమైన గిరిజనోద్యమంగా మారి నక్సల్బరీ ఉద్యమంగా మారింది. నేటికీ కొనసాగుతోంది.. ఉద్యామాల ప్రభావం వల్ల, ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాల వల్ల అభివృద్ధి, స్వాతంత్ర్య ఫలాలు గిరిజనులకు అందాయి. వివిధ చట్టాల రక్షణతోపాటు రహదారులు ఏర్పడి రవాణా వ్యవస్థ పెరిగింది. అయితే ఇంకా పౌష్టికాహారం లోపం, వైద్యం, విద్య, ఇతర సదుపాయాలు పూర్తి స్థాయిలో అందని పరిస్థితి ఉంది. తర్వాత కాలంలో ప్రభుత్వాలు అమలు చేసే కొన్ని కార్యక్రమాల ద్వారా కాస్త మెరుగుపడింది. రహదారులు, ఇతర మౌలిక సౌకర్యాలు కల్పించడంతో అభివృద్ధి కనిపిస్తోంది. అయినా ఇంకా గిరిజన ప్రాంతంలో సమస్యలు రాజ్యమేలుతున్నాయి. వాటిని పరిష్కరించాలి.

–కూరంగి ముఖలింగం, శ్రీకాకుళం సాయుధ రైతాంగ పోరాటంలో పాల్గొన్న నాయకుడు, గాడిదపాయి, సీతంపేట మండలం.



నేడు స్వాతంత్ర్య దినోత్సవం

- కష్టాల మయం నాటి రోజులు
- నేడు కొంత నయం
- ఆ జ్ఞాపకాల దొంతరలు కదిలిస్తే... ఎన్నో ఆసక్తికర అంశాలు

నాటి స్వాతంత్ర్య ఉద్యమపోరుకు సాక్షులు వీరు. ఉద్యమాలను దగ్గర నుంచి చూసి ఉద్వేగానికి గురైనవారు. స్వాతంత్ర్య సాధన ఫలాలను అనుభవించినవారు, అందమైన కలలుగన్నవారు. స్వేచ్ఛావాయువులు తప్ప పెద్దగా ఎదుగుదల లేకపోయినా ఉన్నంతలో సర్దుకుపోతున్న తరానికి ప్రతీకలు. దేని కోసమైతే తమవారు త్యాగాలు చేశారో అవి అందకపోయినా ఆ అసంతృప్తి కళ్లల్లో కనిపిస్తున్నా.. వాటిని దాచేసి దేశభక్తే గొప్పదని తెలియజేసే ఆత్మాభిమానం వీరి సొంతం. స్వాతంత్ర్యదినోత్సవం సందర్భంగా జిల్లాలో వివిధ రంగాలకు చెందిన వృద్ధుల అభిప్రాయ మాలిక ఇదీ..

- న్యూస్‌టుడే బృందం...

ఉద్యమగడ్డ బిడ్డలం
స్వాతంత్ర్య వారసులం

అందుబాటులో వైద్యం



న్యూస్‌టుడే–గుజరాతీపేట(శ్రీకాకుళం) స్వాతంత్ర్యం అనంతరం వైద్యరంగంలో విప్లవాత్మక మార్పులు వచ్చాయి. అంతకుపూర్వం గ్రామాల్లో ఏమైనా ఆరోగ్య సమస్యలు వస్తే పట్టణం నుంచి వైద్యుడు రావాల్సిందే. సూది మందు వేశారంటే పెద్దరోగం ఉన్నట్లు ప్రజలు భావించేవారు. స్వాతంత్ర్యానంతరం ఈ పరిస్థితి పూర్తిగా మారింది. 30వేల జనాభాకు ఒక ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం ఏర్పాటుతో కష్టాలకు తెరపడినా నేటికీ గిరిజన ప్రాంతాల్లో వైద్యం అందడం కష్టంగానే ఉంది. జిల్లా కేంద్రంలో జిల్లా ఆసుపత్రి, కొన్నిచోట్ల ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలు ఉన్న పరిస్థితి నుంచి 80 ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలు, 19 సామాజిక ఆసుపత్రులు, రెండు ప్రాంతీయ కేంద్రాలతోపాటు 300లకు పైగా పెద్ద ఆసుపత్రులు అందుబాటులోకి వచ్చాయి. జిల్లా కేంద్రం ఆసుపత్రిని 600 పడకలతో రాజీవ్‌గాంధీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్(రిమ్స్) సర్వజన ఆసుపత్రిగా, వైద్య కళాశాలగా అభివృద్ధి చేశారు. శ్రీకాకుళం నగరంలో కార్పొరేట్ ఆసుపత్రులు 40 పైగా పెద్ద పెద్ద క్లినిక్‌లు, నర్సింగ్ హోంలు ఏర్పాటయ్యాయి. డే అండ్ నైట్ కూడలి ఆసుపత్రి హబ్‌గా మారింది.

నాడు వైద్యం బహుకష్టం.. నేడు మెరుగు..



శ్రీకాకుళం నియోజకవర్గం గార మండలం బూరవల్లి గ్రామంలో 1928లో జన్మించాను. స్వాతంత్ర్య ఉద్యమం చూశాను. అప్పట్లో వైద్యం అందడం బహు కష్టంగా ఉండే రోజులవి. ఊర్లో కలరా, డయేరియా, జ్వరాలు తదితర వ్యాధులు ప్రబలితే ప్రజలు భయపడేవారు. రవాణ సౌకర్యాలు లేని రోజులు. బాగా ఆర్థికంగా స్థోమత ఉన్న వారు మాత్రం పట్టణం వెళ్లి వైద్యం చేయించుకునేవారు. జ్వరం వస్తే ఇంట్లో పెద్దలు తయారు చేసిన నాటు మందులే గతి. స్వాంతంత్ర్య ఉద్యమం చివరి దశలో ఉద్యమకారులపై అప్పటి బ్రిటీష్ ప్రభుత్వం ఉక్కుపాదం మోపేది. ఆనాటి రోజుల్లో స్వాంత్ర్య సమరయోధుడు సర్దార్ గౌతు లచ్చన్న పది రోజులు మా ఇంట్లో మా తండ్రిగారి సహకారంతో తలదాచుకున్నారు. స్వాతంత్ర్యం సిద్ధించిన తరువాత క్రమంగా రోజులు మారాయి. వైద్య సౌకర్యాలు మెరుగయ్యాయి. నేడు ప్రభుత్వం ప్రజల ఇళ్ల వరకు వైద్యం తీసుకువచ్చిందంటే స్వాతంత్ర్యానంతరం వైద్యం ఎంతో అభివృద్ధి జరిగింది. ఇది మరింత ప్రగతిపథంలో దూసుకుపోవాలి.

– ఆరవెల్లి లక్ష్మీనారాయణాచార్యులు: సంస్కృతాంధ్ర పండితులు, ఉపనిషన్మందిరం కార్యదర్శి


నాటు వైద్యం శరణ్యం

జలుమూరు మండలం లింగాల వలసలో 1931లో జనించాను. ఇంట్లో ఎవర్కైన జ్వరం చేస్తే నాటు వైద్యమే శరణ్యం. గర్భిణులకు సాధారణ ప్రసవమే జరిగేది. సీజేరియన్లు అసలు తెలియనే తెలియవు. స్వాతంత్ర్యం రాకముందు డాక్టరు వద్దకు వెళ్లడం చాలా కష్టంగా ఉండేది. అప్పట్లో ఎంబీబీఎస్ కళాశాలలు తక్కువే.. జిల్లా కేంద్ర ఆసుపత్రి వచ్చిన తరువాత ప్రజల్లో కొంత ధైర్యం పెరిగింది. పీహెచ్‌సీలు, సీహెచ్‌సీలు ప్రాంతీయ ఆసుపత్రులు ఉప కేంద్రాలు రావడం, ఇంటింటికీ ఆ,రోగ్య కార్యకర్త వచ్చి మందులు ఇవ్వడం, గర్భిణులకు, బాలింతలకు నేడు ఎంతో ఆధునాతన వైద్యం అందుబాటులోకి రావడంతో ప్రజారోగ్యం మెరుగుపడింది. ముందు ముందు మరింత విస్తరించాల్సిన అవసరం ఉంది.



– రఘుపాత్రుని వెంకటరావు, లింగాలవలస, జలుమూరు మండలం.

అభద్రత పెరుగుతోంది



రేగిడి న్యూస్‌టుడే : స్వాతంత్ర్యం అనంతరం అభివృద్ధి పరంగా ఎంతో ముందుకు వెళ్లాం ఇందులో రెండో ఆలోచనకు తావు లేదు. సౌకర్యాలు పెరిగాయి. ఇంతవరకు బాగానే ఉన్నా మనుషుల్లో అభద్రతా భావం పెరుగుతోంది. విపరీత పోకడలు చోటుచేసుకుంటున్నాయి. ప్రధానంగా కులాల ప్రాధాన్యం పెరుగుతోంది. నైతిక విలువలు పతనం అవుతున్నాయి. యువత డ్రగ్స్‌కు బానిసలు అవుతుండడం, మహిళలపట్ల పెరుగుతున్న అకృత్యాలు, అవినీతి జాఢ్యం వంటివి సమాజానికి ప్రమాదకరం. ఎంత అభివృద్ధి సాధించినా అశాంతి పెరిగితే ఫలితం ఉండదు. విలువలతో కూడిన జీవన విధానాన్ని అంతా అలవాటు చేసుకోవాలి. దేశంకోసం త్యాగంచేసే మహనీయుల జీవితాలు ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఉంది.

కె.జె.రావు, కేంద్ర ఎన్నికల సంఘం విశ్రాంత సలహాదారు

స్వప్రయోజనమే...



పరాయిపాలనకు , స్వాతంత్ర్యం సిద్ధించిన తర్వాత పాలనకు చాల తేడా ఉంది. విదేశీయులు వారి స్వప్రయోజనం చూసుకున్నారు. ఇపుడు ఇక్కడివారు వారి వారి స్వలాభం కోసమే ప్రయత్నిస్తున్నారు. సమాజంలో అందరూ ఒకేస్థాయి వారుండరు. మనజిల్లాలో కూలీ జనం, రైతులు ఎక్కువ. కూలీలసంఖ్య ఎక్కువగా ఉంటుంది. రైతులు సంఖ్యవారికంటే కొంచెం తక్కువ. డబ్బున్నవారు మరింత తక్కువ అయినప్పటికీ, ఉన్నత వర్గాలువారు, ధనవంతులే బాగుపడుతున్నారు. నాడు, నేడు కూలీలు ఎదుగు, బొదుగూలేక ఒకేలా ఉన్నారు. ధనవంతులు తమ ఐశ్వర్యంతో అభివృద్ధి చేసుకుంటున్నారు. కొంతకాలం తర్వాత ప్రజలు బాగుంటారు.

– డా.కాళీపట్నం రామారావు మాస్టారు, రచయిత

పురోగతి సరే.. విలువలేవీ...



నావయస్సు 89 ఏళ్లు. నాకు ఊహ తెలిసినప్పటి నుంచి ఈప్రాంతాన్ని చూస్తున్నాను. ఈ తొమ్మిది దశాబ్దాల్లో సామాజికంగా ఎంతో మార్పు వచ్చింది. మౌలిక వసతులూ బాగానే సమకూరాయి. నాడు దాదాపుగా అన్నీ నడక దారులే. రహదారులుండేవి కాదు. గోర్జిలనే నడకదారులుగా వినియోగించేవారం. రాజాం పట్టణం ఇంతగా అభివృద్ధి చెందిదంటున్నారు. కాని నాడు పాలకొండ-విశాఖ, బొబ్బిలి-శ్రీకాకుళం ఇలా రహదారులన్నీ గ్రావెల్ రోడ్లుగానే ఉండేవి. అన్నీ గోతుల మయం. ఇప్పుడు ఇవి బీటీరోడ్లుగా మారాయి. నాడు శ్లాబు ఇళ్లు అసల్లేవు. అక్కడక్కడ డబ్బున్న వారు మిద్దె ఇల్లులు నిర్మించుకునే వారు. జనాభా చాలా తక్కువ. అప్పట్లో విలేజ్ మునసబు (వీఎం), కరణంనే సర్వాధికారులుగా జనం భావించేవారు. నేను వీఎం ఉద్యోగం చేసినప్పుడు ఎన్నో సవాళ్లు ఎదురయ్యేవి. అప్పుడు అధికారాలు వేరు. ఖాదీ చేనేత వస్త్రాలు ఎక్కువ. సమాజం స్వచ్ఛంగా ఉండేది. మానవ విలువలుండేవి. పెద్దలంటే భక్తి, గౌరభావం ఉండేది. ఇప్పుడు పరిస్థితి పూర్తిగా మారిపోయింది. ముఖ్యంగా పెద్దలంటే గౌరవం లేకుండా పోయింది. – టంకాల సన్యాసినాయుడు, ఆధ్యాత్మికవేత్త

ఉపాధికి సమస్య లేదు

స్వాతంత్ర్యం రాకముందు మా చిన్నతనంలో ఉపాధి కోసం వెంపర్లాడే పరిస్థితి ఉండేది కాదు. సముద్రంలోకి వెళ్తే చేపలు పుష్కలంగా దొరికేవి. సమీప గ్రామాల్లోనే విక్రయించే వారం. జీవనోపాధికి వెతుకులాట ఉండేది కాదు. అందరమూ ఆరోగ్యంగా ఉండేవారం. ఇలాంటి వ్యాధులుండేవి కావు. అందరమూ ఆరోగ్యంగా ఉండేవారం. ఎవరిపాలనో మాకు తెలిసేది కాదు. మాకు అంతా ఒకేలా ఉండేది. ఇప్పుడులా ఆందోళన పరిస్థితి ఉండేది కాదు. హాయిగా జీవించే వారం.



– సిహెచ్.పోలేరమ్మ, మత్స్యకార మహిళ, కొవ్వాడ.

మెరుగ్గా ఉండేది

అప్పట్లో మత్స్యకార పరిస్థితే మెరుగా ఉండేది. సముద్రంలో చేపలు పుష్కలంగా దొరికేవి. పంటలతో సంబంధం ఉండేది కాదు. పంటలు సక్రమంగా పండకపోయినా మాకు చేపలు వేట బాగానే ఉండేది. ట్రాలర్లు, ఇంజిను బోట్లు, యంత్రాలతో చేపలు పట్టే పద్ధతి ఉండేది కాదు. ఏమాత్రం దూరం వెళ్లినా చేపలు దొరికేవి. ఎలాంటి బేధాలు ఉండేవి కావు. అప్పటిలో ఖర్చులు కూడా పెద్దగా ఉండేవి కావు. వచ్చే ఆదాయం అలాగే సరిపోయేవి. ఇప్పుడు వేట ద్వారా ఆదాయం పడిపోయింది. వేరే మార్గాలు ద్వారా సంపాధిస్తున్నప్పటికీ జీవనానికే సరిపోవడమే లేదు. మత్స్యకార్ల అందరి పరిస్థితి పేదరికంగానే ఉంటుంది. ఇప్పటికీ అందరివీ పూరి గుడిసెలే ఉన్నాయి.





- ఎం.రాముడు, మత్స్యకారుడు, కొవ్వాడ.

నీతి, నిజాయతీకి పాతర

స్వాతంత్ర్యానికి ముందు నీతి, నిజాయతీ కనిపించేది. ప్రభుత్వం నిర్దేశించిన పనులను కిందిస్థాయి వరకు చక్కగా అమలు జరిపేవారు. అవినీతి, స్వార్థం లాంటి అంశాలు కనిపించేవి కావు. ఇప్పటి పాలనలో సొంత ప్రయోజనం తప్పిస్తే దేశం కోసం, ప్రజల కోసం ఆలోచించే పరిస్థితి కనిపించడం లేదు. వ్యవసాయం విషయంలో వచ్చిన మార్పులు ఇబ్బందులు తెస్తున్నాయే తప్ప రైతుకు ఉపయోగపడడం లేదు. స్వాతంత్ర్యానికి ముందు సొంత తెలివితేటలతో రైతు చేసిన వ్యవసాయం ఫలితమిచ్చేదిగా ఉండేది. ఇప్పుడు ప్రతి దానికీ సాయం చేస్తున్నామంటూ పాలకులు చెప్పడం తప్పిస్తే అది రైతులకు మాత్రం అందే పరిస్థితి కనిపించడం లేదు. అడుగడుగునా స్వార్థం, అవినీతి పెరిగిపోయింది. అప్పటి పాలనలో మాత్రం ఇలాంటి పరిస్థితులు సామాన్యులు ఎదుర్కొనేవారు కాదు.



–దివ్వల చింతామణి, కొర్లాం, సోంపేట మండలం

అప్పట్లో పొగరైళ్లే

మేం చిన్నతనంలో ఉన్నప్పుడు బొగ్గు, స్టీమ్‌తో కూడిన రైళ్లు నడిచేవి. బ్రిటీష్ పాలకులు కోసం వేసిన రైలు మార్గంలో బోగీలు సైతం చిన్నపెట్టెలుగా ఉండేవి. రిజర్వేషన్ వంటి సౌకర్యాలు లేవు. నేడు రైళ్లతో పాటుగా ఆధునిక హంగులు సాంకేతి విజ్ఞానంతో కూడిన సదుపాయాల కల్పనలతో రైలు ప్రయాణం సుఖమయంగా మారింది. దేశంలో ఎక్కడికైనా ప్రయాణించేందుకు సదుపాయం ఉంటోంది. జిల్లాలో జటకాలు, రిక్షాల నుంచి – ఆర్.శ్రీనివాసరావు, విశ్రాంత ఆర్టీసీ ఉద్యోగి, పలాస





పనికి తగిన వేతనం లేదు



పొందూరు,న్యూస్‌టుడే: స్వాతంత్ర్యం రాకముందు ఖాదీ పనిచేసే వారికి పనికి తగిన వేతనాలు అందేవికావు. నేడు పెరుగుతున్న ధరలకు ఇస్తున్న వేతనాలు చాలకపోవడంతో కార్మికులు ఇబ్బందులు పడుతున్నారు. పాలకులు పట్టించుకోక పోవడంతో వృత్తిని వీడాల్సి వస్తోంది. కానీసం ఖాదీ కార్మికులకు అంత్యోదయా కార్డులైనా అందించేందుకు పాలకులు చర్యలు తీసుకోకపోవడం శోచనీయం. ఖాదీకి అప్పుడు ఎంత పేరు ఉండేదో ఇప్పుడు కూడా అంతే ఘనత ఉంది. కానీ కార్మికులకు పథకాలు అందకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. గతంలో కార్మికులు నిరంతరం పనిచేయాల్సి వచ్చేది. పనిచేయకపోతే తొలగిస్తారనే భయం ఉండేది ఇప్పుడు పనిలో ఆభయంపోయింది. – బస్వా మోహనరావు, ఖాదీ కార్మికుడు, పొందూరు.

ఇష్టంగా చదివాం...



పాలకొండ, గ్రామీణం, న్యూస్‌టుడే:

నేటిచదువులకు... ఆనాటి చదువులకు ఎంతో వ్యత్యాసం ఉంది. ప్రస్తుతం చదువులు మంచి మార్కులు, ర్యాంకుల సాధన కోసమే. విద్యార్థుల నుంచి వారి తల్లిదండ్రులు, వారి ఉపాధ్యాయులు ఆలోచిస్తున్నారు. దీంతో నైతికవిలువల బోధనకు ఆస్కారం లేకుండా పోతోంది. నేడంతా పోటీ ప్రపంచంలో పడి చిన్నతనం నుంచే తమ పిల్లలను దూరప్రాంతాల్లో చదివిస్తున్నారు. ఈ ప్రభావం మానవ సంబంధాలకు దూరమవుతున్నారు. చదువే తప్ప, ఇతర కుటుంబ విలువలు, సమాజపై అవగాహన కొరవడుతుంది. అదే యాభైఏళ్లకు ముందైతే చదువంటే విజ్ఞానం పెంచేదిగా, వివేకం పంచేదిగా ఉండేది. ఈ కారణంగా అప్పటి విద్యార్థులు దృఢసంకల్పం, మనోధైర్యంతో ఉండేవారు. ప్రస్తుతం విద్యార్థుల్లో ఆ పరిస్థితి కానరావడంలేదు. ఈ కారణంగానే జీవితంలో ఏదైనా సమస్యను సైతం ఎదుర్కోలేకపోతున్నారు. మానవతా, నైతిక విలువలు లేక తప్పటడుగులు వేస్తున్నారు. – ఉద్దవోలు కాంతారావు, విశ్రాంత ఉపాధ్యాయుడు

విద్యావకాశాలు విస్తరించాయి




రాజాం, న్యూస్‌టుడే జిల్లాలో మొదట్లో ఎయిడెడ్ పాఠశాలలు కొన్ని చోట్ల ఉండేవి. ఇందులో అయిదో తరగతి వరకే బోధించేవారు. తరువాత మిడిల్ పాఠశాలలు ఉండేవి. ఇక్కడ ఎనిమిదో తరగతి వరకు బోధించేవారు. ఇదే అప్పట్లో ఉన్నత చదువుగా భావించేవారు. తరువాత జిల్లా పరిషత్తు పాఠశాలలు వచ్చాయి. ఇంకా ఉన్నత చదువులు చదవాలంటే విజయనగరం, విశాఖపట్టణం జిల్లాలకు వెళ్లాల్సి వచ్చేది. మొదట్లో అయిదో తరగతి ఫెయిల్ అయినా ఉపాధ్యాయ ఉద్యోగం ఇచ్చేసేవారు. నేను ఎనిమిదో తరగతి 1952 పాస్‌అయి అన్‌ట్రైన్డ్ ఉపాధ్యాయుడుగా రూ.30 వేతనం ఇచ్చేవారు. తరువాత 1955 నుంచి రెండేళ్లు ఉపాధ్యాయ శిక్షణ వమ్మరవల్లిలో పూర్తి చేసి 1958లో ఎయిడెడ్ పాఠశాల టీచర్ మేనేజర్‌గా రూ.52 జీతంతో చేరాను. అప్పట్లో జిల్లాలో ఏపాఠశాలకు వెళ్లాలన్నా పొలం గట్లే రహదారులు. గెడ్డలు, వాగులు దాటి వెళ్లాల్సి వచ్చేది. చదువుకోవడమే గొప్పగా ఉండేది. ఇప్పుడు విద్యలో బాగా అభివృద్ధి చెందింది. వేలాది పాఠశాలలు వచ్చాయి. కేజీ నుంచి పీజీ వరకు కళాశాలలున్నాయి. ఇంజినీరింగ్, ఐటీఐ, పాలిటెక్నిక్ వంటి వృత్తి విద్యా కోర్సులు అందుబాటులోకి వచ్చాయి. అందుకే గతం కంటే అక్షరాస్యత శాతం బాగా పెరిగింది. చదువుకు ఇప్పుడు ప్రతి ఒక్కరూ ప్రాధాన్యత ఇస్తున్నారు.

–బాలి వెంటకటప్పడు, ఏపీటీఎఫ్ జిల్లా మాజీ అధ్యక్షుడు

విలువ(లు) లేని చదువులు

ప్రస్తుత విద్యావిధానం అధ్వానంగా మారింది. స్వాతంత్ర్యానికి ముందు చదువుల పరిస్థితి చాలా బాగుండేది. నైతిక, మానవీయ విలువలతోపాటు ప్రయోజనం లేని చదువులతో వ్యక్తిగతంగా, సామాజికపరంగా ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. దేశానికి ఉపయోగపడే విద్యా విధానం అమలు చేయడంలో మన పాలకులు పూర్తిగా విఫలమయ్యారు. బ్రిటీష్ హయాంలో అప్పటి ప్రభుత్వ నిర్వహణకు, వ్యవస్థలో మనుగడకు ఉపయోగపడే చదువులు సాగాయి. ప్రస్తుతం పరిస్థితి నానాటికీ దిగజారుతుండడంతో ఆప్రభావం అన్ని రంగాలపై చూపుతుంది. సమగ్ర వికాసానికి ఉపయోగపడే విద్యావిధానం లేకపోవడం దురదృష్టకరం.



–మడే బైరాగి, గొనకపాడు, సోంపేట మండలం

కాచిగూడ - కాకినాడ మధ్య ప్రత్యేక రైళ్లు

గుంటూరు రైల్వే, న్యూస్‌టుడే: ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని కాచిగూడ - కాకినాడ మధ్య ప్రత్యేక రైళ్లను నడుపుతున్నట్లు సీనియర్ మండల వాణిజ్య అధికారి ఉమామహేశ్వరరావు సోమవారం తెలిపారు. ఈ రైలు(నెం.07452) ఈనెల 24వ తేదీన కాచిగూడలో 18.45 గంటలకు బయలుదేరి నల్గొండ 21.05, మిర్యాలగూడ 21.32, గుంటూరు 00.45, విజయవాడ 01.50, కాకినాడ 05.40 గంటలకు చేరుతుందని తెలిపారు. తిరుగు ప్రయాణంలో ఈ రైలు(07453) ఈ నెల 27న కాకినాడలో 18.10 గంటలకు బయలుదేరి విజయవాడ 21.50, గుంటూరు 23.00, మిర్యాలగూడ 01.10, నల్గొండ 01.45, కాచిగూడ 05.00 గంటలకు వస్తుందని తెలిపారు. ముందస్తు రిజర్వేషన్ సౌకర్యం కల్పించినట్లు తెలిపారు.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.



వీరఘటం సమీపంలోని పొంగిపొర్లుతున్న వెంకమ్మ సాగరం

గలగలపారే జలపాతాల్లా

న్యూస్‌టుడే, వీరఘటంగ్రామీణం: మండలంలో ఆదివారం రాత్రి కురిసిన వర్షాలకు చెరువులు నిండి మిగులు నీరు చెక్‌డ్యామ్‌ల మీదుగా సాగర జలాలుగా తున్నాయి. ఈ సోయగం చూడముచ్చటగా ఉంది. వీరఘట్టం సమీపంలోని వెంకమ్మసాగరం, నడుకూరు వద్ద కళింగబట్టి నిండిపోయి మిగులు జలాలు ప్రవహిస్తుంటే జలపాతాలను తలపిస్తున్నాయి. మెళియాపుట్టిలోని కురిసిన భారీ వర్షానికి వ్యవసాయ క్షేత్రాలు పూర్తిగా జలమయంగా మారాయి.



నడుకూరు కళింగబట్టి వద్ద గలగల పారుతూ



మెళియాపుట్టిలో నీటమునిగిన వరి పంటలు



సంతకవిటి: మంతిన వద్ద చెరువుని తలపిస్తున్న పంటపొలాలు

భారీ వర్షం.. వరద ప్రవాహం

సంతకవిటి, న్యూస్‌టుడే : భారీ వర్షానికి పొలాలు వరద నీటితో చెరువులను తలపిస్తున్నాయి. ఆదివారం రాత్రి కురిసిన వర్షంతో సాయన్నగెడ్డలో ఉద్ధృతంగా వరద నీరు వస్తోంది. గెడ్డ గట్టులపై నుంచి వరద పంట పొలాల్లోకి రావడంతో సంతకవిటి మండలంలోని మల్లయ్యపేట, మంతిన, బూరాడపేట, పనసపేట, షాలీపేట, చిన్నయ్యపేట, కాకరాపల్లి, మందరాడ, హొంజరాం, వాసుదేవపట్నం తదితర గ్రామాల్లోని వందల ఎకరాల్లోని నాట్లు వేసిన పంట పొలాలన్నీ ఈ చెరువులను తలపిస్తున్నాయి. నాట్లు వేసిన వెంటనే పొలంలో వరద చేరడంతో నాట్లు కుళ్లిపోయి నష్టం జరిగే అవకాశం ఉందని రైతులు ఆందోళనలో ఉన్నారు.

ఉప్పుటేరులో విద్యార్థి గల్లంతు

వలస కూలీ కుటుంబంలో విషాదం


గల్లంతైన విద్యార్థి ఇంటి వద్ద రోదిస్తున్న బంధువులు

వజ్రపుకొత్తూరు , న్యూస్‌టుడే : ఆ తల్లిదండ్రులు తమ కుమారుడ్ని ఉన్నతంగా చదివించి మంచి స్థాయిలో చూడాలనుకున్నారు. ఇంతలోనే వారి ఆశలు అడియాశలు అయ్యాయి. మువ్వల రామారావు, తులసమ్మలు ఉన్న ఊరును కాదని ఇంటిల్లిపాదీ సుదూర ప్రాంతాలకు వలస పోయారు. మంగుళూరులో కూలీ పనులు చేసుకుంటూ జీవనోపాధి పొందుతున్నారు. చదువు కోసం తాత త్రినాథ్ వద్ద విడిచి పెట్టి వెళ్లిన వారి స్నేహితులతో సరదాగా స్నానానికై వెళ్లి ఉప్పుటేరులో గల్లంతయ్యాడు. దీంతో కన్నవారి ఆశలు గల్లంతయ్యాయి. రాత్రి వరకు ఎలాంటి ఆచూకీ లభ్యం కాకపోవడంతో గ్రామంలో విషాదం అలముకుంది. ఈ ఘటనకు సంబంధించి గ్రామస్థులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. వజ్రపుకొత్తూరు మండలం నువ్వలరేవుకి చెందిన విద్యార్థి మువ్వల సందీప్ (14) ఉప్పుటేరులో సోమవారం గల్లంతయ్యాడు. నగరంపలి ఉన్నత పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్నాడు. ఉదయం సుమారు 15 మంది స్నేహితులతో కలిసి వారంతా స్నానానికి వెళ్లారు. పాఠశాలకు వరుస సెలవులో కావడంతో అందరూ సరదాగా స్నానం చేస్తుండగా ఒక్కసారిగా సందీప్ కన్పించకుండా పోయాడు. స్నేహితులంతా చుట్టూ నీటిలో గాలించినా ఆచూకీ తెలియక పోవడంతో కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. వెంటనే గ్రామస్థులంతా సంఘటన స్థలానికి చేరుకుని నాటు తెప్పలతో గాలించారు. ఇటీవల కురుసిన భారీ వర్షాలకు ఉప్పుటేరులో వరద ఉద్ధృతంగా ప్రవహిస్తుంది. దీంతో సముద్రంలోకి కొట్టుకుపోయే అవకాశం ఉందని స్థానిక మత్స్యకారులు చెబుతున్నారు. అప్పటికే స్థానిక సర్పంచి బెహరావ ధర్మారావు అందించిన సమాచారంతో మండల తహసీల్దార్ ఎస్. రమణయ్య, ఎంపీడీవో వి. తిరుమలరావు, ఏఎస్సై భాస్కరరావ ఘటన స్థలానికి చేరుకున్నారు. మెరైన్, గజ ఈతగాళ్ల, అగ్నిమాపక దళం సహాయక చర్యలతో గాలింపు చర్యలు ముమ్మరం చేశాయి. అలాగే సమీప తీర గ్రామాలు వీఆర్వోలు విద్యార్థి ఆచూకీ కోసం అప్రమత్తంగా ఉండాలని, మత్స్యకారులకు ఎలాంటి ఆచూకీ లభించిన తక్షణమే సమాచారం అందేలా చొరవ తీసుకోవాలని తహసీల్దార్ సూచించారు. మత్స్యకార ఏరియా అధికారి విజయకుమార్, స్థానిక ఎంపీటీసీ సభ్యులు వెంకటేశ్, హేమ, ఆనంద్ తదితరులు ఉన్నారు.


సంఘటన స్థలంలో పరిశీలిస్తున్న అధికార బృందం

రోడ్డునపడ్డ కుటుంబం

ప్రమాదంలో యువకుడి మృతి


అప్పాపురం వద్ద ఆటోను ఢీకొన్న కారు
మృతుడు లక్ష్మినారాయణ

లావేరు, న్యూస్‌టుడే : జీవనోపాధికని వచ్చి ఇక్కడే స్థిరపడి పండ్ల వ్యాపారం నిర్వహించే సొంత ఆటోతోనే ప్రమాదానికి గురై మృతి చెందారు. లావేరు మండలం అప్పాపురం గ్రామం వద్ద సోమవారం మధ్యాహ్నం జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందాడు. పోలీసులు తెలిపిన సమాచారం మేరకు వెంకటాపురం గ్రామం నుంచి సుభద్రపురం కూడలి వైపు వెళ్తున్న ఆటోను ఎదురుగా వస్తున్న కారు ఢీకొనడంతో ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఆటో డ్రైవర్, పండ్ల వ్యాపారి గోపిశెట్టి లక్ష్మీనారాయణ(28) అక్కడికక్కడే మృతి చెందారు. లక్ష్మీనారాయణది స్వగ్రామం రాజమండ్రి కాగా శ్రీకాకుళంలో 20 ఏళ్లుగా ఉంటూ పండ్ల వ్యాపారం నిర్వహిస్తున్నారు. వ్యాపారార్థం వెంకటాపురంలోని దుకాణాలకు పళ్లు విక్రయించి డబ్బులు వసూలు చేసుకొని తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది. లక్ష్మీనారాయణకు రెండేళ్ల కిందటే వివాహం జరగ్గా అతనికి రెండు నెలలు కుమార్తె ఉంది. రాజమండ్రి నుంచి కుమార్తె , భార్య దుర్గను శ్రీకాకుళానికి తీసుకువచ్చేందుకు బుధవారమే ముహూర్తం నిర్ణయించగా ఇంతలో ప్రమాదం సంభవించడంతో ఆ కుటుంబం రోడ్డున పడింది. ఎస్.ఐ. రామారావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రాష్ట్రస్థాయి చదరంగం పోటీలకు ఎంపిక

టెక్కలి, న్యూస్‌టుడే: టెక్కలి విశ్వజ్యోతి జూనియర్ కళాశాలలో జిల్లాస్థాయి చదరంగం పోటీలు ముగిశాయి. ఆదివారం ప్రారంభమైన పోటీల్లో విజేతలను సోమవారం రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేశారు. పోటీల్లో చింతాడ లక్ష్మీ గాయత్రీ ప్రథమస్థానం దక్కించుకోగా, పల్లా ఛరిస్మాయాదవ్ ద్వితీయస్థానం, నేరి యశ్వంత్ తృతీయస్థానాల్లో నిలిచారు. అంగ కిషోర్, శ్రీదీక్షిత్‌లు తర్వాత స్థానాల్లో నిలిచారు. అండర్- 15 విభాగంలో బి. భీమ్‌తేజ్, చరితుపల్లి రాజేష్ తొలి రెండు స్థానాల్లో నిలిచారు. అండర్-11 కేటగిరీలో ఎం. సాయిచరణ్‌ఆదిత్య, బి. ధనుష్‌లను రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికచేసినట్లు జిల్లా చెస్ అసోసియేషన్ కార్యదర్శి ఎస్. భీమారావు తెలిపారు. వీరు సెప్టెంబరు 22వ తేదీ నుంచి కర్నూలులో జరగనున్న రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారన్నారు. విజేతలకు జనసేన సేవాదళ్ సభ్యులు కూరాకుల యాదవ్, కళాశాల ప్రిన్సిపల్ జామి గోవిందరావు తదితరులు బహుమతులు అందజేశారు.


విజేతలను అభినందిస్తున్న నిర్వాహకులు


చైతన్య యాత్ర పోస్టరును విడుదల చేస్తున్న అగ్రిగోల్డ్ ఏజంట్లు

అగ్రిగోల్డ్ బాధితుల చైతన్యయాత్రకు తరలిరావాలి

రణస్థలం, న్యూస్‌టుడే: అగ్రిగోల్డ్ ఖాతాదారులకు సొమ్ము చెల్లించాలని కోరుతూ ఈనెల 16 నుంచి చైతన్య యాత్ర నిర్వహించనున్నట్లు అగ్రిగోల్డ్ బాధితుల శ్రీకాకుళం శాఖ అధ్యక్షులు ఎం. లక్ష్మణమూర్తి అన్నారు. సోమవారం రణస్థలంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. అగ్రిగోల్డ్ బాధితుల ఆత్మహత్యలను నివారించమని, మరణించిన వారికి పరిహారం చెల్లించాలని , చిన్నమొత్తాల పొదుపు ఖాతాదారుల ఆక్రందనలు ఆలకించి రూ. 1180 కోట్లు రూపాయలు ముందుగా ఇచ్చి ఆదుకోవాలని కోరినా ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. ఈనెల 17న ఉదయం 9.30 గంటలకు ఆదిత్య కళ్యాణ మండపం వద్ద, మధ్యాహ్నం 2 గంటలకు పోలీసు స్టేషను పక్కన, సాయంత్రం 5 గంటలకు పాలకొండ దుర్గ గుడి కూడలి వద్ద యాత్ర ఉంటుందన్నారు. బాధితులంతా ఈ యాత్రలో పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏజెంట్లు రామకృష్ణ, గుప్తా, శ్రీనివాసరావు, నాగభూషణం పాల్గొన్నారు.

రూ.63 కోట్ల నిధులతో మంచినీటి పథకం

అధ్యయనానికి వచ్చిన ఏయూ ప్రొఫెసర్ వెంకటేశ్వరరావు

ఇచ్ఛాపురం, న్యూస్‌టుడే: ఇచ్ఛాపురం పురపాలకసంఘ ప్రజల మంచినీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించనుంది. రూ. 63కోట్ల నిధులతో పూర్తిస్థాయి మంచినీటి పథకాన్ని నిర్మించేందుకు ప్రభుత్వం సంసిద్ధమయ్యింది. ఈ మేరకు ఇక్కడ నీటి లభ్యత, ఇతర పరిస్థితులపై అధ్యయనం చేసేందుకు ఆంధ్రా విశ్వవిద్యాలయ భూగర్భజలాల ఇంజినీరింగ్ ప్రొఫెసర్ వెంకటేశ్వరరావు ఇచ్ఛాపురం వచ్చారు. సోమవారం ఆయన ఇక్కడ పురపాలక సంఘ కార్యాలయానికి వచ్చి, ప్రస్తుత మంచినీటి పథకం అమలు, నీటి సామర్థ్యం, పంపిణీ తీరు తదితర విషయాలను పురపాలక సంఘ కమిషనరు పూడి రవిబాబు, ఏఈ ఇమ్మన్యుయేలను అడిగి తెలుసుకున్నారు. మంచినీటి పథకం అమలుకు ఉన్న ఏకైక నీటివనరు బాహుదానది కావడంతో ఏడాది పొడవునా నీటి లభ్యత, పారే నీటి పరిస్థితిని తెలుసుకున్నారు. ఊటబావుల నిర్మాణం, సమీపంలో బోర్లు వేసుకుని పంటలను పండించే రైతులను నుంచి వివరాలు సేకరించారు. మంగళవారం నుంచి నదిలో భూగర్భజలాల పరిస్థితిని గుర్తించనున్నారు. అవసరమైన చోట బోర్లు వేసి, నీటిని తోడి, వాటిని ప్రయోగశాలలో పరీక్షిస్తారు. సమగ్ర వివరాలతో ప్రభుత్వానికి నివేదిక పంపిస్తామని ప్రొఫెసర్ వెంకటేశ్వరరావు తెలిపారు. ఆయనతో పాటు ఈఈ వెంకటేశ్వర్లు పురపాలకసంఘ సిబ్బంది ఉన్నారు.


పురపాలక సంఘ కార్యాలయంలో ఏఈతో మాట్లాడుతున్న ప్రొఫెసర్ వెంకటేశ్వరరావు

శరవేగంగా జాతీయ రహదారి పనులు

రణస్థలం, న్యూస్‌టుడే: రణస్థలం నుంచి విశాఖ జిల్లా ఆనందపురం వరకు జాతీయ రహదారి విస్తరణకు శరవేగంగా సర్వే పనులు చేపడుతున్నారు. ఆనందపురం నుంచి రణస్థలం యూబీ పరిశ్రమ వరకు ఇప్పటికే టెండర్లు ఖరారై పనులు ప్రారంభించేందుకు గుత్తేదారులు సిద్ధంగా ఉన్నారు. అందుకు రహదారి పొడవునా వారం రోజులుగా సర్వే పనులు చేస్తున్నారు. ఇరువైపులా ఏమేరకు విస్తరించాలి, ఎక్కడెక్కడ ఏ నిర్మాణాలను తొలగించాలి తదితర అంశాలను సర్వే చేసి పరిశీలన చేస్తున్నారు. సర్వే పూర్తయిన వెంటనే పనులు ప్రారంభించనున్నారు.


యూబీ పరిశ్రమ వద్ద సర్వే చేస్తున్న సిబ్బంది

ఆధార్ కార్డుల్లో తప్పుల మార్పునకు అవకాశం


ఆధార్ అప్‌గ్రేడేషన్ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న తపాలాశాఖ సహాయ సూపరింటెండెంట్ వి.వి.స్వామి

పాత శ్రీకాకుళం, న్యూస్‌టుడే: కొన్నేళ్ల కిందట తీసుకున్న ఆధార్ కార్డులో పేరు, పుట్టిన తేది, ఇతర వివరాలు తప్పుగా ముద్రితం కావడం, ఫొటో పాతది కావడం వంటి సంఘటనలు ఇబ్బందిపెడుతున్న సందర్భాలు అందరూ ఎదుర్కొన్నవే. ఇలాంటి తప్పుల సవరణకు ప్రస్తుతం తపాలాశాఖ ముందుకువచ్చింది. ఆధార్ అప్‌గ్రేడేషన్ కేంద్రాన్ని నూతనంగా పట్టణంలోని ప్రధాన తపాలా కేంద్రంలో సోమవారం తపాలాశాఖ సహాయ సూపరింటెండెంట్ వి. వి. స్వామి ప్రారంభించారు. ఇందులో జిల్లా వ్యాప్తంగా ఎవరి ఆధార్ కార్డుల్లో ఏ రకమైన తప్పుడు సమాచారం ముద్రితమైనా నామమాత్ర రుసుంతో మార్పులు, చేర్పులు చేసుకోవచ్చునని అధికారులు చెబుతున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన తపాలా కార్యాలయం అధికారి సత్తిబాబు, తపాలా ఉద్యోగుల సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి జి. వీరభద్రరరావు, తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తల ఆరోగ్యమే ప్రధాన లక్ష్యం

★ అభివృద్ధి, సంక్షేమం, యోగాపై ప్రత్యేక శిబిరం ★ 15 వేల మంది క్రియాశీలక కార్యకర్తలకు శిక్షణ ★ తెదేపా శిక్షణ కేంద్రం డైరెక్టర్ కలిశెట్టి అప్పలనాయుడు

గుజరాతీపేట(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: తెలుగుదేశం పార్టీ కార్యకర్తలంతా 2019లో జరగనున్న ఎన్నికల్లో వ్యక్తిత్వ వికాసంతో మానసిక ఎదుగుదలతో పార్టీ అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై పూర్తి అవగాహన కలిగి, సంపూర్ణ ఆరోగ్యవంతులుగా పాల్గొనే విధంగా చేయాలన్నది రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడి లక్ష్యమని దీనిలో భాగంగానే నాయకత్వ శిక్షణ శిబిరం ఏర్పాటు చేశారని ఆ కేంద్రం డైరెక్టర్ కలిశెట్టి అప్పలనాయుడు అన్నారు. సోమవారం స్థానిక జిల్లా తెదేపా కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత నెల ప్రారంభించిన శిక్షణ శిబిరంలో ఇప్పటి వరకు 1500 మంది క్రియాశీలక కార్యకర్తలకు నిపుణులైన వారితో అవగాహన కల్పించినట్లు తెలిపారు. ప్రతి కార్యకర్త సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలనే లక్ష్యంతో అపోలో ఆసుపత్రి వైద్యులతో శిక్షణలో పాల్గొన్న ఒక్కొక్కరికీ 24 రకాల వైద్య పరీక్షలను నిర్వహిస్తున్నామని చెప్పారు. ఉత్తరాంధ్ర జిల్లాల్లోని 15 వేల మంది కార్యకర్తలకు విజయనగరంలోని శిక్షణ కేంద్రంలో సుశిక్షితులైన కార్యకర్తలుగా తీర్చిదిద్దే కార్యక్రమం జరుగుతోందన్నారు. మూడు రోజుల శిక్షణలో ఉచిత వసతి, భోజన సదుపాయం కల్పించామన్నారు. తెదేపా బీసీ లోన్స్ కమిటీ కన్వీనర్ ఎస్. వి. రమణ మాదిగ, నాయకులు బస్వా రాజేష్‌రెడ్డి, సీపాన రమ, లొట్టి సూరిబాబు, తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న తెదేపా కార్యకర్తల శిక్షణ కేంద్రం డైరెక్టర్ కలిశెట్టి అప్పలనాయుడు

ఆదిత్య దర్శనం

● అరసవల్లి శ్రీ సూర్యనారాయణస్వామికి మంగళవారం వేకువ జామున 4 గంటలకు మేల్కొలుపు సేవ, అనంతరం సుప్రభాత సేవ, ఉషంకాలార్చన, మంత్రపుష్పం, బాలభోగం, నిత్యపూజలు ● 6 గంటల నుంచి భక్తులకు సర్వదర్శనం. ● 7.30 గంటల నుంచి 11.30 గంటల వరకు ఆర్జితసేవలు. ● 8 గంటల నుంచి ఒంటి గంట వరకు సూర్య నమస్కార సేవ. ● స్వామి పరివారి దేవతైన శ్రీ ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు, అర్చనలు. ● శ్రీ సుబ్రహ్మణ్యస్వామి నాగమి ఘనంలకు ప్రత్యేక పూజలు, అర్చనలు ● నవగ్రహ మంటపంలో నవగ్రహాలకు నిత్యార్చనతో పాటు కుజునికి అష్టమూలికా తైలాభిషేకం, క్షీరాభిషేకం. ● మధ్యాహ్నం 12 గంటల నుంచి నిత్యాన్నదానం ● ఒంటి గంట నుంచి స్వామికి మహారాజభోగం. ● మధ్యాహ్నం రెండు నుంచి 3.30 గంటల వరకు స్వామికి పవళింపు సేవ. ● సాయంత్రం 6 గంటలకు మంత్రపుష్పం, మహాహారతి. ● రాత్రి 8 గంటలకు స్వామికి పవళింపు సేవ.

– న్యూస్‌టుడే, అరసవల్లి

శ్రీకూర్మం దేవస్థానంలో పూజలు

● మంగళవారం ఉదయం 6 గంటలకు శ్రీకూర్మనాథునికి సుప్రభాత సేవ, నిత్యాభిషేకం, నిత్యార్చన, ప్రాబోధిక, తిరువారాధన, మంగళాశాసనం, బాలభోగం, సర్వ దర్శనం ● మధ్యాహ్నం 12 గంటలకు రాజభోగం, సర్వ దర్శనం ● సాయంత్రం 7.30 గంటలకు నిత్య తిరువారాధన, మంగళాశాసనం ● రాత్రి 8 గంటలకు పవళింపు సేవ.

–గార, న్యూస్‌టుడే

శ్రీముఖలింగేశ్వర దర్శనం

మంగళవారం వేకువజామున 5 గంటలకు సుప్రభాతసేవ, ఉదయం 6 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు సర్వదర్శనం, ఆ సమయంలో శివపంచాయతన ఉన్న సుబ్రహ్మణ్యేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు, మధ్యాహ్నం 12.30 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు అన్నభోగం, మధ్యాహ్నం ఒంటి గంట నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు కవాటబంధనం, మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు సర్వదర్శనం, సాయంత్రం 5.30 గంటలకు నీరాజనం, సాయంత్రం 6 గంటల నుంచి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి సహస్ర నామస్తోత్ర పారాయణం, క్షీరాన్నభోగం, మంత్రపుష్పం, రాత్రి 8 గంటలకు పవళింపు సేవ.

–న్యూస్‌టుడే(శ్రీముఖలింగం), జలుమూరు

ఈటీవీలో ఈనాడు

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఈటీవీ ప్రత్యేక కార్యక్రమాలు

ఉదయం

05-45: ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: కుజ, రాహు, కేతు గ్రహాలు అనుకూలించాలంటే... మంగళవారంరోజు ఏం చేయాలి?, ఆరోగ్యసిద్ధికి వాస్తురీత్యా ఏం చేయాలి?, 08-30: టాలీవుడ్ టైమ్: 09-00: స్పెషల్ ఈనాడు సినిమా: సర్దార్ పాపారాయుడు (ఎన్టీఆర్, శ్రీదేవి, శారద).

మధ్యాహ్నం

12-00: స్పెషల్ అభి'రుచి': సింగర్ దినకర్ అతిథిగా ఘుమఘుమలు 'కొబ్బరి క్యారెట్ పలావు', మీచేతివంట 'చాక్లెట్ కాఫీ', 'డ్రైఫ్రూట్ కస్టర్డ్ బిస్కెట్స్', జస్ట్ ఏ మినిట్ 'బేబీకార్న్ శాండ్‌విచ్' తయారుచేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు, 01-00: స్పెషల్ స్టార్ మహిళ: (మెగా గేమ్ షో) చైల్డ్ ఆర్టిస్ట్స్ స్పెషల్ ఎపిసోడ్..., 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి–2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: వసంతం (డైలీ సీరియల్), 04-30: జబర్దస్త్ (రిపీట్), 05-30: జబర్దస్త్ జల్సా టైం (రిపీట్), 06-00: శ్రీ భాగవతం (భక్తి రసాత్మక దృశ్య కావ్యం), (డైలీ సీరియల్), 06-30: ఒకరికి ఒకరు (డైలీ సీరియల్)

రాత్రి

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతిచినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: వీర – చిన్నారుల టాలెంట్ షో..., 10-30: 'ఫన్' డే (స్పెషల్ కామెడీ ప్రోగ్రాం).

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్
మధ్యాహ్నం 12:00 జబర్దస్త్ రిమిక్స్
01:00 అమ్మాయి క్యూటు అబ్బాయి నాటు రిపీట్
01:15 టాప్స్ రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు
03:00 తారక్ మామా అయ్యో రామ రిపీట్
03:30 సినిమా చూపిస్త మావ రిపీట్
సాయంత్రం
04:30 నా షో నా ఇష్టం
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా
రాత్రి
07:30 తారక్ మామా అయ్యోరామ
08:00 హంగామా
09:00 పటాస్
09:30 అల్లరే అల్లరి
10:00 సరదాగా కాసేపు
10:30 తారక్ మామా అయ్యోరామ రిపీట్
11:00 పటాస్ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

★ మానస (ఉ.6:00, సా. 6.00, రా. 11.00)
★ డా. ఈటీవీ (ఉ. 6:30, 11:00, మ. 3:30. రా. 7:30)
★ యోగమంత్ర (ఉ.7:00, సా.5:30, రా. 10:30, 11:30)
★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ. 7:30, సా. 5:00, రా. 10:30)
★ అమృతం (ఉ.8:00, మ. 12:30, రా. 8:00)
★ హెల్దీ & టేస్టీ – (ఉ.8:30, మ. 01:00, రా. 8:30)
★ ఆరోగ్యమస్తు (ఉ.09:00, 10:30, మ. 3:00, సా. 4:00, రా. 09:00)
★ జీవనరేఖ – విమెన్స్ హెల్త్ (ఉ.9:30, మ. 2:00, రా. 7:00)
★ బాడీ మైండ్ & సోల్– అంతరంగం (ఉ.10:00, మ. 2:30, రా. 9:30)
★ విహారి (మ. 12:00, సా. 6:30, రా. 10:00)
★ హెల్దీ డయాబెటిక్ (మ. 1:30)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు, 7-00: సన్‌రైజ్ సినిమా: ధర్మయుద్ధం (రజనీకాంత్, శ్రీదేవి), 10-00: మార్నింగ్ షో: ప్రమీలార్జునీయం (ఎన్టీఆర్, బి.సరోజ), మధ్యాహ్నం: 1-00: మాట్నీ: చిత్రం భళారే విచిత్రం (నరేశ్, రాజీవి), సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: ఐ లవ్ ఇండియా (శరత్‌కుమార్, ప్రియారామన్), రాత్రి: 7-00: ఫస్ట్‌షో: రాజసింహ (కాంతారావు, వాణిశ్రీ), 10-00: మై ఛాయిస్ (స్పెషల్ ప్రోగ్రాం).

ఈటీవీ అభిరుచి

ఇండిపెండెన్స్ డే స్పెషల్స్

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - ట్రై కలర్ కేసరి, స్వీట్ కార్న్ అండ్ క్యారట్ రైస్, ఉ.8.00, రా.9:00: బ్రేక్ ఫాస్ట్ షో – ఫ్రూట్ అండ్ నట్ ప్యాన్ కేక్, ట్రై కలర్ స్వీట్ బేసిల్ దోస (ఇన్‌స్పెక్టర్ మాధవిలత), ఉ.10.00: ఆహారవీధిలో – ఫ్రోజన్ డెసెర్ట్ - ఎన్.యమ్.రాజేశ్వరీ - ఫౌండర్ ఆఫ్ "తోడు నీడ" ఆర్గనైజేషన్, ఉ.11.00, రా.10.45: గోరు ముద్దలు – తిరంగా ప్యూరీ, ఉ.11.15, రా.8:30: డైట్ మెనూ – జండా దోశ శశికళ స్వామి సోషల్ వర్కర్, ఉ.11.30, రా.8:00: బాబాయ్ హోటల్ - బాదుషా, సింగర్ సాహితి, మ.12.00: టేస్ట్ ఆఫ్ ఇండియా - ట్రై కలర్ పేడ - సీఐ ధనలక్ష్మీ, మ.12.15, రా.10:15: మమ్మీస్ కిచెన్ – తిరంగా ఇడ్లీ - సింగర్ ధనుంజయ్, మ.12.30, రా.8.45: సూపర్ చెఫ్ - సపోటా లడ్డు, మ.12.45: సూప్స్ & స్టార్టర్స్ - ట్రై కలర్ పనీర్ టిక్కా, మ.1.00: వావ్ ఏమి రుచి (స్క్యూవర్స్ స్పెషల్) – తిరంగ్ పన్నీర్ స్క్యూవర్స్, మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) - తిరంగా కోకోనట్ స్వీట్ - జ్ఞానప్రసూన - సోషల్ వర్కర్, మ.1.45: ట్రెండీ ట్రీట్స్ – ట్రై కలర్ బిస్కెట్స్, మ.2.15: డిజైనర్ డిష్ – గిల ఫిలదోస్ - సిఐడి ఆఫీసర్ - ఉషశ్రీ, మ.2.30: చోటా చెఫ్ – ట్రై కలర్ ఖీర్.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360 0, 08-30 యువ (రిపీట్), 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360 0, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీ **రాధారాస్ బిహారీజీ మందిరం, జుహూ, ముంబాయి,** 5-00 ఘంటారావం, 05-30 అంతర్యామి (రిపీట్), 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360 0, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్)

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360 0, 08-30 యువ (రిపీట్), 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360 0, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థయాత్ర: శ్రీ **రాధాగోవింద్‌జీ మందిరం, జైపూర్, రాజస్థాన్,** **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి (రిపీట్), 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360 0, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్).

ఏ ఛానల్లో ఏముంది.. 15-08-2017

SVBC TTD

ఉదయం: 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం + నిత్య పూజలివిగో, 07-00 ఇండిపెండెన్స్ డే సెలబ్రేషన్స్ - టీటీడీ విష్ణుసహస్రనామ స్తోత్రం, 07-30 లైవ్ ఇండిపెండెన్స్ డే సెలబ్రేషన్స్ - టీటీడీ - శ్రీవారి సేవలు(అష్టాదళ పాద పద్మారాధనసేవ), 08-00 శతమానంభవతి, 08-30 శ్రీకృష్ణ పూజాఫలం, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 రా..రా.. కృష్ణయ్య, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 లైవ్ పద్మావతి అమ్మవారి కల్యాణం - తిరుచానూరు, 11-30 ప్రత్యేక వార్తలు + ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్ర నామామృతం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 కృష్ణం వందే జగద్గురు -శ్రీ మైలవరపు శ్రీనివాసరావు, 03-30 మురళీరవం, **సాయంత్రం:** 04-00 శ్రీదేవీ కటాక్షం, 04-30 మంగళగౌరివ్రత వైశిష్ట్యం - వద్దిపర్తి పద్మాకర్, 05-00 లైవ్ ఎస్.డి.సేవ - తిరుమల + ప్రత్యేక వార్తలు, అళ్వార్ శ్రీసూక్తి, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 శ్రీకృష్ణాలీలామృతం, 08-00 భక్తి చైతన్యం, 08-30 శ్రీకృష్ణావతారం - చాగంటి, 09-00 శ్రీకృష్ణక్షేత్రం -ఉడిపి 09-30 శ్రీ క్రిష్ణతత్వం - శ్రీ సామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 గోకులాష్టమి.

భక్తి TV

ఉదయం: 06-00 ద్వారక జన్మాష్టమి (లైవ్), 07-00 అర్చన, 07-30 జయకృష్ణముకుందా మురారీ, 08-00 పుణ్యక్షేత్రం, 08-30 శ్రీకృష్ణ శృంగార హారతి (లైవ్), 09-00 భజరే నందబాలం (లైవ్), 11.00 శ్రీకృష్ణహారతి (లైవ్), **సాయంత్రం:** 04-30 పుణ్యక్షేత్రం, 05-00 తారంగం..తారంగం, 05-30 జయకృష్ణముకుందామురారీ, 06-00 శ్రీలలితాసహస్రం, **రాత్రి:** 07-00 భక్తివిశేషాలు, 07-30 హరేకృష్ణ (లైవ్), 08-00 జన్మాష్టమి మహోత్సవం (లైవ్), 09-00 భజరే నందబాలం, 09-30 బృందావనం, 10-00 జన్మాష్టమి వైభవం, 11-30 మధురాభిషేకం (లైవ్).

Zee తెలుగు

ఉదయం: 07-00 టెలీషాపింగ్, 07-30 ఓంకారం, 08-00 సినిమా: లౌక్యం, 11-00 కామెడి ఖిలాడీలు రిపీట్, **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్ రష్, 01-00 బతుకు జట్కా బండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం (రిపీట్), 03-30 వారెవా, **సాయంత్రం:** 04-00 కామెడి ఖిలాడీలు, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమ భాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 రామా సీతా.., **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్ద మందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మి, 08-30 పున్నాగ, 09-00 కళ్యాణ వైభోగం, 09-30 ముత్యాల ముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 ఇన్‌స్పెక్టర్ కిరణ్, 11-00 సినిమా: తడాఖా.

Star maa

ఉదయం: 07-00 మహాభారతం, 08-00రాశి ఫలాలు, 08-30 ఫన్ టైమ్, 09-00 సినిమా: ఎమ్.ఎస్.ధోని, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 చిన్నారి పెళ్లికూతురు, 01-00 సంసారం ఒక చదరంగం, 02-00 కుంకుమ పువ్వు, 02-30 బిగ్ బాస్ రిపీట్, **సాయంత్రం:** 04-00 సినిమా: మర్యాద రామన్న, 05-30 ఓకే జాను, 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 చిన్నారి పెళ్లికూతురు, **రాత్రి:** 07-00 లక్ష్మీకళ్యాణం, 07-30 అష్టాచమ్మా, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమపువ్వు, 09-00 మల్లీశ్వరి, 09-30 బిగ్ బాస్, 10-30 బిగ్ బాస్ రిపీట్.

GEMINI

ఉదయం: 06-00 టెలి షాపింగ్ 07-00 సకలసిద్ధి, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం రిపీట్, 08-30 నాటు వైద్యం, 09-00 సినిమా: కృష్ణగాడి వీర ప్రేమగాథ, 12-00 నువ్వు నాకు నచ్చావ్ (రిపీట్), 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి 02-30 నాగిని 2 రిపీట్, 03-00 సినిమా: లయన్, 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 నాగిని 2, 08-00 నువ్వు నాకు నచ్చావ్, 08-30 శనీశ్వరుని దివ్య చరిత్ర, 09-00 నందిని, 09-30 అగ్నిపూలు, 10-00 సినిమా: ఊపిరి.

HBO SIMPLY THE BEST.

ఉదయం: 06-00 బ్లాక్ రెయిన్, 08-05 ది గాడ్‌ఫాదర్, 08-23 రష్ అవర్ 2, 10-03 టీనేజ్ మ్యూటంట్ నింజా టర్‌టిల్స్ : అవుట్ ఆఫ్ ది షాడోస్, మధ్యాహ్నం: 12-00 ట్రిపుల్ ఎక్స్, 02-08 బ్యాట్‌మ్యాన్ వర్సెస్ సూపర్‌మ్యాన్ : డాన్ ఆఫ్ జస్టిస్, సాయంత్రం: 04-49 సూసైడ్ స్క్వాడ్, 06-55 జాక్ రీచర్ : నెవర్ గో బ్యాక్, రాత్రి: 09-00 ఐరన్ మ్యాన్, 11-15 ది ట్రాన్స్‌పోర్టర్ రీఫ్యూల్డ్.

చేపల పెంపకంలో జాగ్రత్తలు

వర్షాకాలంలో వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా చేపల చెరువుల నీటి గుణాలలో మార్పులు ఆకస్మికంగా చోటు చేసుకుంటాయి. వరుసగా రెండు, మూడు రోజుల పాటు మబ్బులుగా ఉండి, వర్షం కురుస్తున్నప్పుడు చెరువుల్లో ఆక్సిజన్ లోపం ఏర్పడి, ప్లవకాలు హఠాత్తుగా చనిపోవడం, పి.హెచ్. తగ్గడం వలన చేపలు ఒత్తిడికి గురయి వ్యాధుల బారినపడి అధిక సంఖ్యలో చనిపోతాయి. చేపల పెంపకదార్లు ఈ పరిస్థితులను గమనించి కొన్ని మెలకువలను పాటించి నష్టాలను తగ్గించుకోవచ్చు.



★ మబ్బులుగా ఉండి వర్షం కురుస్తున్నప్పుడు. సూర్యరశ్మి తగ్గిపోవడం వలన చేపల చెరువుల్లో నీటిలో కరిగి ఉన్న ఆక్సిజన్ లోటు ఏర్పడి రాత్రిపూట, తెల్లవారుజామున అధిక సంఖ్యలో చేపలు చనిపోవడం, గట్ల వెంబడి నీటిపై తిరగడం గమనించవచ్చు. నీటిలో కరిగి ఉన్న ఆక్సిజన్ పరిమాణం 2 పి.పి.యం కన్నా తగ్గినట్లయితే చేపలు అధిక సంఖ్యలో ఒక్కసారిగా చనిపోతాయి. 4 పి.పి.యం కన్నా తక్కువ ఉంటే చేపలు చనిపోక పోయినప్పటికి ఒత్తిడి ఏర్పడి, వ్యాధి నిరోధకశక్తి తగ్గి తరుచూ వ్యాధుల బారిన పడడం, మేత తీసుకోకపోవడం వలన పెరుగుదల తగ్గుతుంది. వర్షాకాలంలో ఆకస్మాత్తుగా ఏర్పడే వాతావరణ మార్పుల వలన ప్లవకాలు ఒక్కసారిగా చనిపోతాయి. ఈ పరిస్థితిని 'ప్లాంక్టన్ క్రాష్' అంటారు. చనిపోయిన ప్లాంక్టన్ కుళ్లడం ద్వారా కూడా ఆక్సిజన్ పరిమాణం తగ్గిపోతుంది.

★ ఇటువంటి సందర్భాలలో వీలయినంత వరకు చెరువుల్లోకి కొత్త నీటిని తోడుకోవాలి. నీటిని పెట్టే అవకాశం లేనప్పుడు పంపుల ద్వారా నీటిని తిరగతోడడం ద్వారా ఆక్సిజన్ పరిమాణాన్ని పెంచుకోవచ్చు. మేతలను, ఎరువులను తాత్కాలికంగా ఆపేయాలి. కాల్షియం పెరాక్సైడ్ ఎకరాకు కిలో లేదా హైడ్రోజన్ పెరాక్సైడ్ ఎకరాకు లీటరు చొప్పున వాడి తాత్కాలికంగా ఆక్సిజన్‌ను పెంచుకోవచ్చు.

సున్నం వాడకం: ఉదయం సమయాల్లో ఎకరాకు 10 నుండి 20 కిలోల వ్యవసాయ సున్నం వాడకం ద్వారా హఠాత్తుగా పి.హెచ్. విలువలు మారకుండా ఆపి చేపలపై వత్తిడి తగ్గించుకోవచ్చు. సున్నం వాడకం ద్వారా కార్బన్‌డైఆక్సైడ్ దుష్ప్రభావాన్ని కూడా తగ్గించుకోవచ్చు.

అమ్మోనియం ప్రభావం: వర్షాకాలంలో చేపలు మేతలను తినకుండా వదిలేయడం వల్ల మిగిలిన మేతలు, సేంద్రియ పదార్థాలు కుళ్లడం వలన అమ్మోనియం వంటి విష వాయువులు విడుదలయి చేపలు చనిపోవడానికి కారణమవుతుంది.

– సి.హెచ్.బాలకృష్ణ, డి.చిన్నంనాయుడు, కృషి విజ్ఞానకేంద్రం ఆమదాలవలస

పుదీన సాగుకు సూచనలు


పుదీనా తైలం ఉత్పత్తిలో మన దేశం అగ్రస్థానంలో ఉంది. పుదీనాలో 4 రకాలు ఉన్నాయి. అవి జపనీస్ పుదీనా, స్పియర్ పుదీనా, పిప్పర్‌మెంట్ పుదీనా, బర్గామెట్ పుదీనా. మనదేశంలో జపాన్ పుదీనాకు మంచి గిరాకి ఉంది. దీని తైలాన్ని సుగంధ పరిమళాలు, పాన్‌మసాలా, దగ్గు, జలుబు, నొప్పులను తగ్గించే ఔషధాల తయారిలో వినియోగిస్తారు.

★ పుదీనా ఉష్ణ వాతావరణంలో బాగ పెరుగుతుంది. చలి, మంచు ప్రాంతాలు అనుకూలించవు. ఎర్రనేలలు, నల్ల నేలలు అనుకూలం. ఉదజని సూచిక 6.0 నుంచి 7.5 ఉన్న భూములు అనుకూలం.

★ దీనిని వేర్ల ద్వారా, కాండపు ముక్కల ద్వారా వ్యాప్తి చేస్తారు. ఎకరానికి 3-4 క్వింటాళ్ల తీగ ముక్కలు అవసరం. తీగముక్కలను 45 సెం.మీ. దూరంలో, వరుసలలో నాటుకొని మట్టితో కప్పాలి. ఇవి చిగుర్లు తొడిగి తీగలు సాగుతాయి.

రకాలు:శివాలిక్, హిమాలయ, కోసిమైయసక్షమ్ అనే రకాలు జపాన్ పుదీనాలో ముఖ్యమైనవి..

ఎరువులు: అఖరి దుక్కిలో 5 టన్నుల పశువుల ఎరువు, 50 కిలోల నత్రజని, 25 కిలోల భాస్వరం, 15 కిలోల పొటాష్ వేసుకోవాలి. నత్రజనిని 3 దఫాలుగా అనగా అఖరి దుక్కిలో సగం, 40 రోజులు, 80 రోజులకు మిగతా నత్రజని ఎరువు వేసుకోవాలి.



★ ప్రతి 7-10 రోజులకు తప్పనిసరిగా నీరు పెట్టాలి. పంటకాలంలో కనీసం 15 తడులు ఇవ్వాలి.

★ నాటిన తర్వాత 120 రోజులకు మొదటిసారిగా, తదుపరి 60-70 రోజులకు కోతలు తీసుకొని నూనెబట్టి ద్వారా తైలాన్ని తీయాలి. కోత తరువాత 4-5 గంటలు నీడలో ఆరబెడితే నాణ్యత బాగుంటుంది. రెండు లేదా మూడు కోతల తర్వాత పైరును తీసేసి మళ్లీ నాటుకోవాలి.

★ ఎకరాకు దిగుబడి 15-20 టన్నులు, తద్వారా 70-75 కిలోల తైలం లభిస్తుంది. ఎకరాకు ఖర్చు రూ.8 వేల నుంచి రూ.10 వేలు (మొదటి సంవత్సరం) నికరాదాయం రూ.15 వేల వరకు ఉంటుంది.

ఆగస్టు 8: రాష్ట్రీయం

తెలుగు రాష్ట్రాల మధ్య బదిలీలకు అనుమతి

♦ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలు అంతర్రాష్ట్ర బదిలీలకు అనుమతినిస్తూ, దీనికి సంబంధించిన మార్గదర్శకాలను జారీ చేశాయి. భార్యాభర్తల బదిలీలు, స్థానిక (జిల్లా, జోనల్, బహుళ జోనల్), కేంద్రం ఆమోదం పొందిన రాష్ట్ర స్థాయి కేటగిరీల్లో పరస్పర బదిలీలకు అనుమతి లభించింది. ప్రభుత్వ శాఖలతో పాటు స్థానిక సంస్థల ఉద్యోగులకు కూడా ఇవి వర్తిస్తాయి. తెలుగు రాష్ట్రాల విభజన సందర్భంగా కమలనాథన్ కమిటీ ఆధ్వర్యంలో ఉద్యోగుల విభజన జరిగింది. 58, 42 శాతం దామాషాలో కేటాయింపులు జరిపారు. వివిధ కారణాలతో చాలామంది ఒక రాష్ట్రం నుంచి మరో రాష్ట్రానికి బదిలీలను కోరారు. దీనిపై గవర్నర్ నరసింహన్ నేతృత్వంలో రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశం జరిగింది. ఇద్దరు సీఎంలు అంతర్రాష్ట్ర బదిలీలకు ఆమోదం తెలిపారు.

ప్రతిభ

‘సంకల్పం నుంచి సిద్ధి వరకు’ నినాదం ఎవరిది?

కరెంట్ అఫైర్స్

జాతీయం

ఆగస్టు 4

నావిక్‌కు భారత పరమాణు గడియారాలు

♦ సొంత జీపీఎస్ వ్యవస్థ (నావిక్)లో స్వదేశీకరణ దిశగా భారత్ కీలక ముందడుగు వేసింది. నావిక్‌కు భారత పరమాణు గడియారాల ద్వారానే సమయాన్ని అందించేందుకు భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో)కు చెందిన ఇస్ట్రాక్ సెల్, దిల్లీలోని నేషనల్ ఫిజికల్ ల్యాబొరేటరీ (ఎన్‌పీఎల్) మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది. దీని ప్రకారం ఇస్రోకు అత్యంత కచ్చితమైన సమయాన్ని ఎన్‌పీఎల్ అందిస్తుంది. ఇది అందించే భారత ప్రామాణిక సమయానికి (ఐఎస్‌టీ) అనుగుణంగా ‘నావిక్’ సమన్వయమవుతుంది.

ఆగస్టు 7

అగర్తలాలో ఎల్‌పీజీ బాట్లింగ్ కర్మాగారం



♦ రూ. 143 కోట్లతో అగర్తలాలో నిర్మించనున్న ఎల్‌పీజీ బాట్లింగ్ కర్మాగారానికి కేంద్ర చమురు శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ శంకుస్థాపన చేశారు. ఈశాన్య రాష్ట్రాలకు ఎదురవుతున్న వంట గ్యాస్ కొరతను అధిగమించడానికి చిట్టగాంగ్ నుంచి త్రిపుర వరకు సహజ వాయువు గొట్టపు మార్గాన్ని నిర్మించనున్నట్లు తెలిపారు. పశ్చిమ్ బంగలోని సిలిగురి నుంచి బంగ్లాదేశ్‌లోని పార్వతీపూర్ వరకు డీజిల్ చేరవేయడానికి గొట్టపు మార్గాన్ని నిర్మించనున్నట్లు చెప్పారు. గృహావసరాల కోసం పేదలు వినియోగించే కిరోసిన్, వంటగ్యాస్ సిలిండర్లపై రాయితీ కొనసాగుతుందని ధర్మేంద్ర ప్రధాన్ స్పష్టం చేశారు.

ఆగస్టు 8

అయోధ్యకు పరిష్కారం

♦ అయోధ్యలో వివాదాస్పద స్థలానికి సముచిత దూరంలో ముస్లింలు అధికంగా నివసించే ప్రాంతంలో మసీదును నిరభ్యంతరంగా నిర్మించుకోవచ్చంటూ ఉత్తర్ ప్రదేశ్ షియా సెంట్రల్ వక్ఫ్‌బోర్డు సుప్రీంకోర్టుకు తన అభిప్రాయాన్ని సూచనప్రాయంగా తెలిపింది. ఈ వ్యవహారంలో వివిధ హిందూ సంస్థలు చేస్తోన్న డిమాండ్‌కు మద్దతుగా ముందుకొచ్చిన తొలి ముస్లిం సంస్థ యూపీ షియా బోర్డే అవుతుంది. అయితే అదే సమయంలో బాబ్రీ మసీదు స్థలం తమ సొంత ఆస్తి అని, ఈ వివాదానికి సామరస్యపూర్వక పరిష్కారానికి చర్చలు జరిపే హక్కు తమకు మాత్రమే ఉందని కూడా వక్ఫ్‌బోర్డు స్పష్టం చేసింది.

ఆగస్టు 9

క్విట్ ఇండియా ఉద్యమ 75వ వార్షికోత్సవం

♦ క్విట్ ఇండియా దినోత్సవ 75 వ వార్షికోత్సవాన్ని దేశవ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ ‘సంకల్పం నుంచి సిద్ధి వరకు’ అనే నినాదాన్ని ఇచ్చారు. పీడిస్తోన్న సమస్యల నుంచి దేశానికి విముక్తి కల్పించి, 2022 నాటికి సరికొత్త భారతావనిని తీర్చిదిద్దడానికి ప్రజలు ప్రతిజ్ఞ తీసుకోవాలని మోదీ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా రూపొందించిన ఎనిమిది తపాలా బిళ్లలను రాష్ట్రపతి భవన్‌లో జరిగిన ఎట్‌హోం కార్యక్రమంలో విడుదల చేశారు.

గుజరాత్ రాజ్యసభ ఎన్నికలు

♦ గుజరాత్ నుంచి రాజ్యసభకు జరిగిన ఎన్నికల ఫలితాలు వెల్లడయ్యాయి. భాజపా నుంచి బరిలో దిగిన జాతీయ అధ్యక్షుడు అమిత్ షా, కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ సునాయాసంగా గెలుపొందగా, మూడో అభ్యర్థి బల్వంత్ సింగ్ రాజ్‌పుత్ మాత్రం ఓటమి పాలయ్యారు. సోనియా గాంధీ రాజకీయ కార్యదర్శి అహ్మద్ పటేల్ వెంట్రుకవాసిలో ఓటమిని తప్పించుకుని విజయం సాధించారు. గెలవడానికి అవసరమైన 44 ఓట్లను దక్కించుకున్న పటేల్ అయిదోసారి రాజ్యసభకు ఎన్నికయ్యారు.

ఆగస్టు 10

హమీద్ అన్సారీ పదవీ విరమణ

♦ రెండు విడతల్లో పదేళ్లపాటు రాజ్యసభ ఛైర్మన్, ఉపరాష్ట్రపతి హోదాల్లో సేవలందించిన మహ్మద్ హమీద్ అన్సారీ పదవీ కాలం పూర్తయ్యింది. ఈ నేపథ్యంలో ఆయనకు రాజ్యసభ ఘనంగా వీడ్కోలు పలికింది.

పెరగనున్న కేంద్ర ప్రభుత్వ వ్యయం

♦ కేంద్ర ప్రభుత్వ వ్యయం 2019-20 ఆర్థిక సంవత్సరం నాటికి రూ. 26 లక్షల కోట్లకు చేరే అవకాశం ఉందని పార్లమెంటుకు సమర్పించిన ఆర్థికశాఖ అధికార పత్రం వెల్లడించింది. మూలధన వ్యయం 25% పెరిగి, ఆ ఆర్థిక సంవత్సరం నాటికి రూ. 3.9 లక్షల కోట్లకు చేరుతుందని, ఒక్క రక్షణ రంగ వ్యయమే 22% పెరుగుతుందని ఈ నివేదిక పేర్కొంది. రెవెన్యూ వ్యయంతో కలిపి ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఖర్చు రూ. 21.46 లక్షల కోట్లుగా, వచ్చే ఏడాది రూ. 23.4 లక్షల కోట్లుగా ఉంటుందని తెలిపింది.

ఆగస్టు 11

వెంకయ్య నాయుడు ప్రమాణ స్వీకారం

♦ దేశ 15 వ ఉపరాష్ట్రపతిగా (వ్యక్తుల పరంగా 13) తెలుగుబిడ్డ ముప్పవరపు వెంకయ్య నాయుడు ప్రమాణ స్వీకారం చేశారు. రాష్ట్రపతి భవన్‌లోని దర్బార్ హాల్‌లో రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఆయనతో ప్రమాణ స్వీకారం చేయించారు. వెంకయ్య భగవంతుడి పేరిట ప్రమాణం చేశారు.

♦ ఉపరాష్ట్రపతిగా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం రాజ్యసభ అధ్యక్షుడిగా పదవీ బాధ్యతలు చేపట్టిన వెంకయ్య నాయుడు రాజ్యసభ కార్యకలాపాలను నిర్వహించారు. ఈ సందర్భంగా సభ్యులనుద్దేశించి స్ఫూర్తిదాయక ప్రసంగం చేశారు.

అంతర్జాతీయం

ఆగస్టు 6

ఉత్తర కొరియాపై ఆంక్షలు

♦ ఉత్తర కొరియాపై కఠిన ఆంక్షలను విధిస్తూ అమెరికా రూపొందించిన ఒక తీర్మానానికి ఐరాస భద్రతా మండలి ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. దీనివల్ల ఉత్తర కొరియాకు ఏటా 100 కోట్ల డాలర్ల మేర ఆదాయాన్నిచ్చే ఎగుమతులపై నిషేధం అమలవుతుంది. అమెరికా అధ్యక్షుడిగా డోనాల్డ్ ట్రంప్ బాధ్యతలు చేపట్టాక ఉత్తర కొరియాకు వ్యతిరేకంగా చేపట్టిన మొదటి చర్య ఇదే. దీనికి ఉత్తర కొరియా మిత్రపక్షం చైనా కూడా మద్దతు తెలపడం విశేషం.

ఆగస్టు 7

♦ వివాదాస్పద దక్షిణ చైనా సముద్రంలో చైనా కృత్రిమ దీవులను ఏర్పాటు చేయడం, వాటిపై నిర్మాణాలు చేపట్టడం, సైనికీకరణను అమెరికా, జపాన్, ఆస్ట్రేలియా ఖండించాయి. మనీలాలో జరిగిన ఆసియాన్ విదేశాంగ మంత్రుల సదస్సు సందర్భంగా కొన్ని ఆసియాన్ దేశాలు దక్షిణ చైనా సముద్ర వివాదం విషయంలో చర్చలపై చైనా విధి విధానాలకు అంగీకారం తెలిపాయి. ఇలా చైనా పట్ల ఆసియాన్ వైఖరి మెత్తబడిన తరుణంలో ఈ మూడు దేశాలు ఈ మేరకు సంయుక్త ప్రకటన విడుదల చేశాయి.

ఆగస్టు 9

వీసా రహిత ప్రవేశాన్ని ప్రకటించిన ఖతార్

♦ భారత్‌తో సహా 80 దేశాల ప్రజలకు వీసా రహిత ప్రవేశానికి అనుమతి ఇస్తున్నట్లు ఖతార్ ప్రకటించింది. ఈ 80 దేశాల ప్రజలు ఖతార్ చేరుకున్న వెంటనే అక్కడికక్కడే పర్యటక వీసాలను మంజూరు చేస్తారు.

వార్తల్లో వ్యక్తులు

ఆగస్టు 5

నీతి ఆయోగ్ వైస్ ఛైర్మన్‌గా రాజీవ్ కుమార్



♦ నీతి ఆయోగ్ తదుపరి వైస్ ఛైర్మన్‌గా డాక్టర్ రాజీవ్ కుమార్‌ను నియమిస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ఆక్స్‌ఫర్డ్‌లో ఆర్థిక శాస్త్రంలో డీఫిల్, లఖ్‌నవూ విశ్వవిద్యాలయంలో పీహెచ్‌డీ చేసిన రాజీవ్ కేంద్ర విధానాల పరిశోధన సంస్థలో సీనియర్ ఫెలోగా ఉన్నారు. గతంలో ఫిక్కీకి సెక్రటరీ జనరల్‌గా, భారతీయ అంతర్జాతీయ ఆర్థిక సంబంధాల పరిశోధన మండలికి చీఫ్ ఎగ్జిక్యూటివ్‌గా పనిచేశారు.

ఆగస్టు 8

ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ దీపక్ మిశ్రా



♦ సుప్రీంకోర్టు తదుపరి ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ దీపక్ మిశ్రా నియమితులయ్యారు. ప్రస్తుత భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ జేఎస్ ఖేహర్ ఈనెల 27 న పదవీ విరమణ చేస్తోన్న నేపథ్యంలో ఈ నియామకం జరిగింది. దీపక్ 1977 లో న్యాయవాదిగా నమోదు చేసుకున్నారు. 1996 లో ఒడిశా హైకోర్టులో అదనపు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 1997 లో మధ్యప్రదేశ్ హైకోర్టుకు బదిలీ అయ్యారు. 2009 లో పట్నా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా, 2010 లో దిల్లీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టారు. 2011 లో సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యారు.

రాష్ట్రీయం - తెలంగాణ

ఆగస్టు 8

వయోపరిమితికి మరో రెండేళ్లు..

♦ పబ్లిక్ సర్వీస్ కమిషన్, ఇతర నియామక సంస్థల ద్వారా భర్తీ అయ్యే ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థుల గరిష్ఠ వయో పరిమితి పెంపుదలను మరో రెండేళ్లు అమలు చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. సాధారణ నియామకాలకు మాత్రమే పెంపుదల వర్తిస్తుందని, పోలీసు, అబ్కారీ, అటవీ, అగ్నిమాపక, జైళ్ల శాఖల్లాంటి యూనిఫాం సర్వీసులకు వర్తించదని పేర్కొంది. తెలంగాణ ఆవిర్భావం తర్వాత నిరుద్యోగుల వినతి మేరకు ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న 34 ఏళ్ల గరిష్ఠ వయోపరిమితిని 44 ఏళ్లకు పెంచుతూ 2017 జులై 27 న ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. ఆ గడువు 2017 జులై 26 తో ముగిసిపోయింది. తాజాగా దీన్ని మరో రెండేళ్లపాటు అంటే 2019 జులై 26 వరకూ అమలు చేసేందుకు ఆదేశాలిచ్చింది.

ఆగస్టు 10

ఎస్సారెస్పీ పునరుజ్జీవ పథకానికి శంకుస్థాపన

♦ ఎస్సారెస్పీ పునరుజ్జీవ పథకానికి సంబంధించిన వరద కాలువ వద్ద ఏర్పాటు చేసిన పైలాన్‌ను ముఖ్యమంత్రి కేసీఆర్ ఆవిష్కరించారు. అనంతరం పోచంపాడు వద్ద గోదావరి ఒడ్డున ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో రైతులను ఉద్దేశించి ప్రసంగించారు. మేడిగడ్డ నుంచి తరలించే జలాలతో 45 లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తామని ప్రకటించారు. ప్రధాన గోదావరిలో ఎగువ రాష్ట్రమైన మహారాష్ట్ర నుంచి చుక్కనీరు రాకపోయినా శ్రీరాంసాగర్ ప్రాజెక్టు, కాలువలు నిత్యం జలకళతో ఉట్టిపడేలా రూ. 2 వేల కోట్లతో ఎస్సారెస్పీ పునరుజ్జీవ పథకానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది.

రాష్ట్రీయం - ఆంధ్రప్రదేశ్

♦ విశాఖపట్నంలో ఏర్పాటు చేసిన ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పెట్రోలియం అండ్ ఎనర్జీకి (ఐఐపీఈ) జాతీయ ప్రాధాన్యత హోదా కల్పిస్తూ లోక్‌సభలో ప్రవేశపెట్టిన బిల్లు ఆమోదం పొందింది. ఆంధ్రప్రదేశ్ విభజన చట్టంలోని 13 వ షెడ్యూల్‌లో పేర్కొన్న హామీ ప్రకారం కేంద్ర ప్రభుత్వం గతేడాది విశాఖపట్నంలోని ఆంధ్ర విశ్వవిద్యాలయంలో ఐఐపీఈని ప్రారంభించింది. మిగతా జాతీయ విద్యా సంస్థల్లాగే డిగ్రీలు ప్రదానం చేసే స్వయం ప్రతిపత్తి కల్పించడానికి ఈ బిల్లును ఉద్దేశించారు.

ఆగస్టు 6

చిత్తూరు జిల్లాలో ఈ - క్లస్టర్

♦ చిత్తూరు జిల్లాలో 501 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేస్తున్న ఎలక్ట్రానిక్ ఉపకరణాల తయారీ క్లస్టర్ (ఈ-క్లస్టర్)కు కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటీ మంత్రిత్వ శాఖ తుది అనుమతులు జారీచేసింది.

ఆగస్టు 8

విజయవాడలో విద్యుత్‌సౌధ ప్రారంభం

♦ విజయవాడలోని గుణదలలో నిర్మించిన విద్యుత్ సౌధ, ఆంధ్రప్రదేశ్ స్టేట్ లోడ్ డిస్పాచ్ సెంటర్ (ఏపీఎస్ఎల్‌డీసీ)ను సీఎం చంద్రబాబుతో కలిసి గవర్నర్ నరసింహన్ ప్రారంభించారు. సంతోషానికి చిహ్నంగా ఈ భవనాలకు ‘సమృద్ధి’ అనే పేరు పెట్టాలని గవర్నర్ సూచించారు.

ఆగస్టు 9

ప్రపంచ ఆదివాసీ దినోత్సవం

♦ ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా అరకులో నిర్వహించిన కార్యక్రమంలో సీఎం చంద్రబాబు, గవర్నర్ నరసింహన్ పాల్గొన్నారు. రాష్ట్రంలో 34 తెగల్లో 27.39 లక్షల మంది గిరిజనులు ఉన్నారు. వీరి సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని రూ. 3,520 కోట్లు కేటాయించినట్లు సీఎం తెలిపారు.



రచయిత
- సీహెచ్. కృష్ణప్రసాద్
విషయ నిపుణులు

IBPS - RRBs Recruitment

No. of Questions: 80 **Maximum Marks: 80** **Time: 45 Mts.**

ప్రతిభ

IBPS Officers Prelims Model Paper - 2017

(నిన్నటి తరువాయి)

Directions (Q.31 - 35): Below is given a passage followed by several possible inferences which can be drawn from the facts stated in the passage. You have to examine each inference separately in the context of the passage and decide upon its degree of truth or falsity. Mark answer

1) If the inference is "definitely true" i.e. it properly follows from the statement of facts given.
2) If the inference is "probably true" though not "definitely true" in the light of the facts given.
3) If the data are inadequate i.e. from the facts given you cannot say whether the inference is likely to be true or false.
4) If the inference is "probably false" though not "definitely false" in the light of the facts given.
5) If the inference is "definitely false" i.e. it cannot possibly be drawn from the facts

Note: Each of the five questions has only one distinct answer i.e. no two questions can have the same answer. If you get same answer for more than one question, consider both again and decide which one of the two would more definitely be that answer and same way review other also.

The first time I saw The Wizard of Oz, the story bewitched me the second time I saw The Wizard of Oz, the special effects amazed me. The third time I saw The Wizard of Oz, the photography dazzled me. Have you ever seen a movie twice, three times? You notice subtleties and hear sounds you completely missed the first time around. It's the same on the phone. Be-cause your business conversations are more consequential than movies, you should listen to them two, may be three times. Often we have no clear idea of what really happened in our phone conversation until we hear it again. You'll find shadings more significant than the colour of Toto's collar - and more scarecrows than you imagined who 'haven't got a brain!' How do you listen to your important business conversations again? Simply legally and ethically tape record them. I call the technique of recording and analyzing your business conversations for subtleties Instant Replay.

31. The movie The Wizard of Oz' will help improve business conversation.

32. For most, if they watch a movie more than once, different aspects in different order, like special effects, photography, story, music etc. would impress in a better way.

33. The tips are given for understanding business conversation.

34. The advice is being given to the sales team.

35. The author watches most movies more than twice.

Directions (Q.36 - 40): In each of the questions/ set of questions below are given two statements followed by two conclusions numbered I and II. You have to assume everything in the statements to be true even if they seem to be at variance from commonly known facts and then decide which of the two given conclusions logically follows from the information given in the statement. Give answer

1) If only conclusion I follows.
2) If only conclusion II follows.
3) If either conclusion I or conclusion II follows.
4) If neither conclusion I nor conclusion II follows.
5) If both conclusions I and II follow.

36. Statements: Some pins are clips.
Some clips are pens.
Conclusions: I. Some pins are pens.
II. No pin is a pen.

(Q.37-39):
Statements: All D's are A's.
All A's are C's.

37. Conclusions: I. Some C's are D's.
II. Some A's are D's.

38. Conclusions: I. All D's are C's.
II. Some D's are not A's.

39. Conclusions: I. All A's are D's.
II. All C's are A's.

40. Statements: All doors are windows.
Some windows are clips.
Conclusions: I. Some clips are doors.
II. Some windows are doors.

Quantitative Aptitude

41. 8 men can complete a piece of work in 20 days. 8 women can complete the same work in 32 days. In how many days will 5 men and 8 women together complete the same work?
1) 16 days 2) 12 days 3) 14 days
4) 10 days 5) None of these

42. The area of a square is 1024 sq. cm. What is the respective ratio between the length and the breadth of a rectangle whose length is twice the side of the square and breadth is 12 cm. less than the side of the square?
1) 5 : 18 2) 16 : 7 3) 14 : 5
4) 32 : 5 5) None of these


43. The sum of five consecutive even numbers of set-A is 220. What is the sum of a different set of five consecutive numbers whose second lowest number is 37 less than **double** of the lowest number of set -A?
1) 223 2) 225 3) 235
4) 243 5) None of these

44. The bus fare for one person is Rs. 420 from Agra to Aligarh and train fare between the same places for one person is equal to threefourth the bus fare for two persons between the same places. What is the total fare paid by 2 persons travelling by bus and 4 persons travelling by train between the two places?
1) Rs. 3,360 2) Rs. 3,460 3) Rs. 3,440
4) Rs. 3,406 5) None of these

45. The respective ratio between the speeds of a car, a jeep and tractor is 3 : 5 : 2. The speed of the jeep is 250 percent of the speed of the tractor which covers 360 km in 12 hours. What is the average speed of car and jeep together?
1) 60 km/hr. 2) 75 km/hr. 3) 40 km/hr.
4) Cannot be determined
5) None of these

Directions (Q.46 - 50): Study the following bar-graph carefully and answer the following questions.

Earnings (in rupees) of three different persons on four different days



46. What is Gita's average earnings over all the days together?
1) Rs.285 2) Rs.290 3) Rs.320
4) Rs.310 5) Rs.315

47. What is the total amount earned by Rahul and Naveen together on Tuesday and Thursday together?
1) Rs.1,040 2) Rs.1,020 3) Rs.980
4) Rs.940 5) Rs.860

48. Gita donated her earnings of Wednesday to Naveen. What was Naveen's total earnings on Wednesday after Gita's donation?
1) Rs.520 2) Rs.550 3) Rs.540
4) Rs.560 5) Rs.620

49. What is the difference between Rahul's earnings on Monday and Gita's earnings on Tuesday?
1) Rs.40 2) Rs.20 3) Rs.50
4) Rs.30 5) Rs.10

50. What is the respective ratio between Naveen's earnings on Monday, Wednesday and Thursday?
1) 7 : 3 : 5 2) 8 : 6 : 5 3) 8 : 7 : 4
4) 9 : 5 : 4 5) 9 : 3 : 4

Directions (Q.51 - 55): Study the following table carefully to answer the questions that follow:

Monthly Rent (in Rs. thousands) at five different places in six different years

	Place				
Years	Churchgate	Dadar	Kandivali	Borivali	Virar
2005	5.3	3.8	1.5	2.7	1.1
2006	12.5	8.3	3.4	4.8	2.1
2007	16.7	11.7	5.5	6.6	1.8
2008	20.9	13.6	9.8	12.7	3.6
2009	25.8	14.5	11.5	14.1	5.5
2010	30.3	20.9	15.6	15.9	7.8

51. In which place the monthly rent did not increase consistently from year 2005 to 2010?
1) Churchgate 2) Dadar 3) Kandivali
4) Borivali 5) Virar

52. In which year at Churchgate, the monthly rent increased more than 100 percent from the previous year?
1) 2006 2) 2007 3) 2008
4) 2009 5) 2010

53. What was the difference between the monthly rent at Dadar in the year 2009 and Borivali in the year 2007?
1) Rs.7,600 2) Rs.7,900 3) Rs.8,100
4) Rs.8,600 5) None of these



54. Monthly rent at Kandivali in the year 2008 was approximately what percent of the total monthly rent at Virar over all the years together?
1) 30 2) 33 3) 38 4) 42 5) 45

55. Which city was most expensive in terms of rent?
1) Churchgate 2) Dadar 3) Kandivali
4) Borivali 5) Virar

Directions (Q.56 - 60): In the following questions two equations numbered I and II are given. You have to solve both the equations and - Give answer

1) If $x > y$ 2) If $x \geq y$
3) If $x < y$ 4) If $x \leq y$
5) If $x = y$ or the relationship cannot be established

56. I. $5x^2 - 18x + 9 = 0$
II. $20y^2 - 13y + 2 = 0$.

57. I. $x^3 - 878 = 453$
II. $y^2 - 82 = 39$

58. I. $\frac{3}{\sqrt{x}} + \frac{4}{\sqrt{x}} = \sqrt{x}$ II. $y^3 - \frac{(7)^{7/2}}{\sqrt{y}} = 0$

59. I. $9x - 15.45 = 54.55 + 4x$
II. $\sqrt{y + 155} - \sqrt{36} = \sqrt{49}$

60. I. $x^2 + 11x + 30 = 0$ II. $y^2 + 7y + 12 = 0$

Directions (Q.61 - 65): What will come in place of the question mark (?) in the following number series?

61. 7 20 46 98 202 (?)
1) 420 2) 410 3) 310
4) 320 5) None of these

62. 210 209 213 186 202 (?)
1) 138 2) 77 3) 177
4) 327 5) None of these

63. 27 38 71 126 203 (?)
1) 212 2) 202 3) 301
4) 312 5) None of these

64. 435 354 282 219 165 (?)
1) 103 2) 112 3) 120
4) 130 5) None of these

65. 4 200 369 513 634 (?)
1) 788 2) 715 3) 734
4) 755 5) None of these

Key

31-5	38-1	45-1	52-1	59-5
32-4	39-4	46-2	53-2	60-3
33-1	40-2	47-4	54-5	61-2
34-2	41-1	48-3	55-1	62-2
35-3	42-5	49-1	56-1	63-5
36-3	43-5	50-5	57-2	64-3
37-5	44-1	51-5	58-5	65-3.

Mail your feedback to..
pratibhadesk@eenadu.net

(మిగతా ప్రశ్నలు రేపటి పేజీల్లో)

దేశభక్తి ఉప్పొంగే ప్రదేశాలివి!



పంద్రాగస్టు అనగానే దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన రోజని ఎవర్ని అడిగినా చెబుతారు. దాన్ని సాధించడానికి జరిగిన ఉద్యమాలు... పోరాటం సాగించిన నేతలు గుర్తొస్తారు. మరి ఆనాటి పోరాటాలు జరిగిన ప్రదేశాలు మీకు తెలుసా? ఆ ప్రదేశాలను తల్చుకుంటే చాలు అప్పటి ఉద్యమాలు గుర్తొచ్చి దేశభక్తి ఉప్పొంగుతుంది. అవే ఇవి!



బారక్‌పూర్, పశ్చిమ్‌బంగ

ప్రథమ స్వాతంత్ర్య సమరం మొదలైంది ఇక్కడి నుంచే. తన కమాండర్లపై మంగళ్ పాండే తిరుబాటు చేస్తున్నట్టు ప్రకటించడంతో 1857 సిపాయీల తిరుగుబాటు ప్రారంభమైంది. బ్రిటిష్ పాలకులపై దాదాపు రెండు వందల ఏళ్లపాటు సాగిన పోరాటానికి ఇదే తొలిమెట్టు.

ఝాన్సీ, ఉత్తర్ ప్రదేశ్



రాణి ఝాన్సీ లక్ష్మీ బాయికి చెందిన ఈ నగరంలో సిపాయీల తిరుగుబాటు మరో మలుపు తిరిగి పాలకులపై యుద్ధంగా మారడానికి వేదికైంది.

చంపారన్, బిహార్



గాంధీజీ తొలి విజయానికి వేదిక ఇది. బ్రిటిష్‌వారు ఆహార ధాన్యాలకు బదులు వాణిజ్యపంటల్ని పండించమని బలవంతం చేశారు. గాంధీజీ భారత దేశానికి తిరిగొచ్చాక ఈ అంశంపై వ్యతిరేకిస్తూ చంపారన్ సత్యాగ్రహం నిర్వహించారు. ఇలా అహింసా ఉద్యమం మొదలైంది.



జలియన్ వాలా బాగ్, పంజాబ్

తెల్ల దొరల దురాగతానికి నిదర్శనంగా నిలిచిన ప్రాంతమిది. ఏప్రిల్ 13, 1919లో బ్రిటిష్ సైనికులు డయ్యర్ ఆధ్వర్యంలో అమాయక ప్రజలపై కాల్పులు జరిపారు. ఈ దుర్ఘటనలో 379 మంది మరణించారు. 1200 మందికి పైగా గాయాల పాలయ్యారు.

చౌరీ చౌరా, ఉత్తర్ ప్రదేశ్

1922లో సహాయ నిరాకరణ ఉద్యమం ఉధృతంగా జరుగుతున్నప్పుడు ఈ ప్రాంతం వార్తల్లోకెక్కింది. పోలీసుల దౌర్జన్యాలపై ఆగ్రహించిన ప్రజలు చౌరీ చౌరా పోలీస్ స్టేషన్ని దహనం చేశారు. కొంతమంది పోలీసులు ప్రాణాలు కోల్పోయారు. దీంతో గాంధీజీ ఆ ఉద్యమాన్ని నిలిపివేశారు.

కాకొరి, ఉత్తర్ ప్రదేశ్



ఉద్యమాల కోసం డబ్బు అవసరమయ్యింది. దీంతో 1925 ఆగస్టు 9న బ్రిటిష్ ప్రభుత్వం రవాణా చేస్తున్న నిధి నుంచి ఉద్యమకారులు ఎనిమిది వేల రూపాయల్ని లూటీ చేశారు. ఈ సంఘటన ప్రభుత్వాన్ని కలవరపెట్టింది. చరిత్రలో బ్రిటిష్‌వారి సంపద లూటీ జరగడం ఇదే ప్రథమం.

దండి, గుజరాత్



స్వాతంత్ర్య సమరంలో ముఖ్య ఘట్టమైన ఉప్పు సత్యాగ్రహం జరిగింది ఇక్కడే. 1930లో ఉప్పుపై పన్ను పెంచినందుకు నిరసనగా దాన్ని ప్రభుత్వ వ్యతిరేకతకు సాధనంగా గాంధీజీ ఈ ఉద్యమాన్ని నిర్వహించారు. భారత స్వాతంత్ర్య పోరాటంపై బ్రిటిష్ వారి దృక్పథం మారడానికి ఇది ఎంతో దోహద పడింది.

చీరాల - పేరాల, ఆంధ్రప్రదేశ్



స్వాతంత్ర్యోద్యమంలో తెలుగు వారి పోరాట పటిమకు చీరాల - పేరాల కేంద్రంగా నిలిచాయి. స్వాతంత్ర్య సమరయోధుడు దుగ్గిరాల గోపాల కృష్ణయ్య ఆధ్వర్యంలో జరిగిందిది. అసలు ఉద్యమం ఎలా వచ్చిందంటే... 1919లో బ్రిటిష్ ప్రభుత్వం (గతంలో గుంటూరు జిల్లా) ప్రకాశం జిల్లాలోని చీరాల-పేరాల గ్రామాలను కలిపి పురపాలక సంఘంగా చేయడంతో ప్రజలపై పన్నుల భారం అధికమైంది. ఈ రెండు గ్రామాల్లోని 15,000 జనాభా ఆదాయం నాలుగు వేల రూపాయలు. కానీ బ్రిటిష్‌వారు పన్నుల పేరుతో నలభైవేల రూపాయలు లాక్కునే ప్రయత్నాలు చేశారు. దీన్ని వ్యతిరేకిస్తూ పురపాలక సంఘం రద్దు చేయాలని ప్రజలంతా ఉద్యమించారు. దుగ్గిరాల గోపాలకృష్ణయ్య నాయకత్వంలో ఆందోళన మొదలుపెట్టారు. వేయి మంది సభ్యులతో 'రామదండు' అనే స్వచ్ఛంద సంస్థను ఏర్పాటు చేశారు. విజయవాడ కాంగ్రెస్ సమావేశాల సందర్భంగా గాంధీజీ వచ్చినప్పుడు సమస్యను ఆయనకు వివరించారు. మహాత్ముడు చీరాలను సందర్శించి ఊరు ఖాళీ చేస్తే మున్సిపాలిటీ దానంతట అదే రద్దవుతుందనే సూచన ఇచ్చారు. దీంతో ఆ రెండు గ్రామాల ప్రజలు ఊరు వదిలేసి పక్కనే ఉన్న ప్రదేశంలో 'రామ్‌నగర్' పేరుతో కొత్త నివాసాలు ఏర్పాటు చేసుకున్నారు. 11నెలల పాటు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటూ ఉద్యమాన్ని కొనసాగించారు.

హాయ్! బుజ్జీ!!

ఎప్పుడూ నిజం మాట్లాడితే కష్టాల్లో అందరూ మనకు తోడుగా ఉంటారు

– గాంధీజీ

పదసంపద!



రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- Pull = లాగు
- అపరాధం = తప్పు

నవ్వుల జల్లులు!



వనజ: దుస్తులుతకవే అంటే ఇంటికి తీసుకెళతానంటావేంటి?

పనిమనిషి: ఇప్పుడివి ఉతికే ఓపిక లేదమ్మా. మా ఇంట్లో వాషింగ్ మెషీన్‌లో వేసి తెస్తా!

- పీవీ రమణకుమార్, చిలకలూరి పేట



బాజీ రౌత్ కథ విన్నారా?

అతనెవరా? చిన్నవయసులోనే ప్రాణాలను సైతం లెక్కచేయక బ్రిటిష్ వాళ్లను ఎదిరించాడు. స్వాతంత్ర్యం కోసం అతను చేసిన త్యాగానికిగానూ తన పేరుతో పురస్కారాలూ ఇస్తున్నారు. ఇంకా బోలెడు కబుర్లున్నాయ్...


బాలభారతం

ఆగస్టు సంచికలో

bb@ramojifoundation.org

Cell: 80085 51844

చిలిపి ప్రశ్న



నింగీ నేలా కలిసేదెప్పుడు?

- కృష్ణవేణి, విశాఖపట్నం

ఏమిటిది?

పదాల అమరికను బట్టి వచ్చే పదబంధాన్ని కనిపెట్టగలరా?



బొమ్మల్లో ఏముంది?

బొమ్మల ఆంగ్ల పేర్లు గడుల్లో రాసి రంగు గడుల్లోని అక్షరాల్ని వరుసగా చదివితే ఓ సందేశం వస్తుంది.

8 

1 

9 

2 


10 

3 


11 

4 

12 

5 

13 

6 

14 

7 

15 

జవాబులు: **బొమ్మల్లో ఏముంది:**1. Bird 2. Nose 3. Dove 4. Bear 5. Jeep 6. Cave 7. Corn 8. Door 9. Tree 10. Neck 11.Cart 12. Gems 13. Hand 14. Ball 15. Yawn **దాగిన సందేశం:** INDEPENDENCE DAY **చిలిపిప్రశ్న:** కలిపి రాసినప్పుడు! **ఏమిటిది:** Get up and go



ఆ కళ్లు.. అన్నీ చూస్తున్నాయ్!

వంశధార జలాశయంలో ఓ రోజు

ఈనాడు - శ్రీకాకుళం

'వంశధార' జలాశయ ప్రాంతంలో అడుగడుగునా పోలీసుల మోహరింపు. గ్రామంలోకి కొత్త వ్యక్తులు ఎవరు వెళ్తున్నా... నిశిత పరిశీన. గ్రామాల్లో నిశ్శబ్ధం. రైతులు తమతమ పనుల్లో నిమగ్నం. దమ్ముల్లో మునిగిన వారు కొందరైతే.. నారుమడుల్లో నారు తీయడంలో.. ఊబాల్లో.. కలుపులు తీసుకోవడంలో కొందరు. ఇలా జలాశయం లోపల రైతులు వ్యవసాయ పనులను చేసుకోవడంలోనే మునిగిపోయారు. ఇక రెవెన్యూ అధికారులు.. క్షణం. క్షణం.. ఏం జరుగుతుందో ఆరాతీస్తూ ఎప్పటికప్పుడు కలెక్టర్ ధనంజయరెడ్డికి నివేదిస్తున్నారు. పోలీసులు అంతే.. ఎస్పీ త్రివిక్రమవర్మకు అక్కడి పరిస్థితులను చెబుతున్నారు. ఇంజినీరింగు గుత్తేదారుకు సంబంధించి సిబ్బంది ఇంజినీరింగు అధికారులు చెప్పే సూచనలను అమలు చేయడంలో మునిగిపోయారు.

గార్లపాడు, చిన్నికొల్లివలస ఖాళీ వద్ద..: ఈ గ్రామాలకు వెళ్లాలంటే జలాశయం గట్టును దాటి లోపలకు వెళ్లాలి. ఆ రహదారి వద్ద అయిదారు ప్రొక్లెయిన్లు పని చేస్తున్నాయి. ఇంజినీరింగు అధికారులు, గుత్తేదారు సిబ్బంది.. పోలీసులు ఎవరికి వారు గుడారాలు ఏర్పాటు చేసుకొని తమ బాధ్యతలను నిర్వర్తిస్తున్నారు. రోడ్డు వద్దనే.. భూమిని చదును చేస్తున్నారు. రోడ్డు మీదుగా గ్రామాల్లోకి వెళ్తే.. రోడ్డుకిరువైపులా పోలీసుల గుడారాలు. గ్రామంలోకి ప్రవేశించాలంటే.. సుమారు కి.మీ. దూరం. ప్రతి ముప్ఫయ్.. నలభై మీటర్లకు ఒక పోలీసు గుడారం. సీఐ స్థాయి మొదలుకొని కానిస్టేబుళ్లు వరకు అక్కడే మకాం. ఊళ్లో సామాన్య దుస్తుల్లో మరి కొంత మంది పోలీసులు. గ్రామాల్లో ఏం జరుగుతోందో అనుక్షణం గమనిస్తూ ఉన్నతాధికారులకు చేరవేస్తున్నారు.

తులగాం గెడ్డ దగ్గర..: తులగాం గెడ్డ దగ్గర సందడి ఏమీ కనిపించడం లేదు. ఈ గెడ్డ వెళ్లే దారిని మూసేస్తే...పైన కాత్రగడ్డ నుంచి రావాల్సిన అవసరం లేకుండానే.. జలాశయంలోకి నీరు చేరుతుంది. దాదాపుగా 3 టీఎంసీల సామర్థ్యం ఈ గెడ్డకు ఉంది. ఇది మూసేస్తే తమ గ్రామాలన్నీ మునిగిపోతాయన్న ఉద్దేశంతోనే రైతులు అడ్డుకుంటున్నారు. ప్రభుత్వం కూడా దీన్ని దృష్టిలో పెట్టుకుంది. మిగిలిన రెండు ఖాళీలను పూడ్చే పనులు పూర్తయ్యాకనే.. ఈ తులగాం గెడ్డ ఖాళీని పూడ్చాలని నిర్ణయించుకుంది. ఈ క్రమంలోనే ఈ గెడ్డ దగ్గర ఎవరూ లేరు. కాకపోతే.. ఇక్కడ గట్టు బాగా ఎత్తు. ఉంది. ముందుగా గెడ్డ పారేందుకు ఆటంకం లేకుండా.. ఆ దారిని అలానే ఉంచి.. మిగిలిన రెండువైపుల నుంచి గట్టు నిర్మించుకురావడానికి ప్రణాళికలు రచిస్తూ కనిపించారు.

పొలం పనుల్లో రైతులు.. : గార్లపాడు, చిన్నకొల్లివలస రైతులు తమ తమ పొలాల్లో పనులు చేసుకుంటూ కనిపించారు. ప్రస్తుతం ఖరీఫ్ పనుల్లో మునిగిపోయారు. ఇవన్నీ జలాశయంలోని పొలాలే. గట్టును ఆనుకునే ఉన్నాయి. ప్రభుత్వం పరిహారం చెల్లించిన పొలాలే. ఇంకా జలాశయంలోకి నీళ్లు రాలేదు. పొలాలు మునగనూ లేదు. ఖాళీగా ఉన్నాయి కనుక సేద్యం చేసుకుంటామని కొల్లివలసకు చెందిన రైతు ఎండ చంద్రభూషణ్ నిర్వేదంతో చెప్పారు. చాలా వరకు ఊబాలు పూర్తయ్యాయి. పొట్ట దశకు చేరుకున్నాయి. అనేక మంది కలుపులు తీసుకుంటున్నారు. నవంబరు కల్లా ఈ పంట చేతికొస్తుంది. ఆ తరవాత నీళ్లొచ్చిన పరవాలేదని ప్రభుత్వం భావిస్తున్నట్లు కనిపిస్తోంది.



అవే వ్యవసాయ పనులు: తులగాం, పాడలిల్లోనూ వ్యవసాయ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. కొందరు నారుమళ్లలోని నారు తీస్తున్నారు. ఆ పక్కనే ట్రాక్టర్లతో కొన్ని పొలాల్లో దమ్ములు చేసుకుంటున్నారు. ఊబాలు వేసుకోవడానికి అనుకూలంగా పొలాలను చదును చేస్తూ కొందరు.. పొలంగట్లకు గట్టులంకలు వేసుకుంటూ ఇంకొందరు కనిపించారు.



తులగాంలో భారీగా మోహరింపు..: హిరమండలం - కొత్తూరు రోడ్డు నుంచి పాడలికి వెళ్లే కూడలిలోనూ పోలీసులను మోహరించారు. పాడలి రోడ్డు నుంచి ఎడమవైపునకు.. తులగాం రోడ్డు విడిపోతుంది. ఈ కూడలిలోనూ డీఎస్పీ స్థాయి మొదలు సీఐలు, ఎస్ఐలు, కానిస్టేబుళ్లు.. ఏఆర్ పార్టీ బలగాలు భారీగా మోహరించారు. మహిళా కానిస్టేబుళ్లకయితే నీడకూడా కరవే. ఏ చెట్టు నీడ కనిపించినా కాసేపు సేద తీరుతున్నారు. మరోవైపు భారీ వాహనాలతో బలగాలు ఎటూ ఉండనే ఉన్నాయి. మారుమూల పల్లెటూరు తులగాం ఊళ్లోకి వెళ్లే దారిలోనూ బారికేడ్లు ఏర్పాటు చేశారు. ఆ పక్కనే ఉన్నతస్థాయి పోలీసు అధికారులు మధ్యాహ్నం వరకు జరిగిన అంశాలను రాసుకుంటూ కనిపించారు. అక్కడే 'ఆకాశ ఛాయాగ్రాహకం' (డ్రోన్)ను ఉపయోగించి తులగాం ఊళ్లో ఏం జరుగుతుందో గమనిస్తున్నారు.

తులగాం ఖాళీకి మట్టి కోసం : తులగాం గెడ్డ జలాశయం నుంచి బయటకు వెళ్లే ఖాళీని పూడ్చేందుకు కూడా అధికారులు సన్నద్ధమయ్యారు. పొలాల్లో సాగు చేసుకోవడంలో నీరు చేరింది. అక్కడి నుంచే మట్టి తీసుకోవాలి. తులగాం వెళ్లే దారిలో రోడ్డును ఆనుకుని ఉన్న పొలాల్లో వేసిన నారుమళ్లను అధికారులు ప్రొక్లెయిన్లతో తొక్కించేశారు. అక్కడి పరిసరాల్లో సేద్యానికి అనువుగా ఉంచిని నీటిని కిందికి పంపించేందుకు చిన్నచిన్న కాలువలు తీస్తున్నారు. 'ఈ నీటిని కిందికి పంపిస్తే గానీ భూమి ఆరదు. భూమిని ఆర బెట్టేందుకునే ఇలా చేస్తున్నాం' అని అక్కడి ఒక అధికారి విశ్లేషించారు. అందుకు రైతులు అడ్డుపడకుండానే ఈ భారీ మోహరింపు అని కూడా ఆయన తన విశ్లేషణను కొనసాగించారు. ఈ మట్టిని నేరుగా తులగాం గెడ్డ ఖాళీని పూడ్చేందుకు లోపల నుంచే రహదారులను ఏర్పాటు చేస్తున్నారు.

అలసిన వేళ.. ఆకులే నీడగా




ఆర్డీవో పరిశీలన..: పాలకొండ ఆర్డీవో ఆర్.గున్నయ్య తమ సిబ్బందితో కలిసి గార్లపాడు ఖాళీని పూడ్చే పనుల వద్ద కనిపించారు. అక్కడ ఎప్పుడు జరుగుతుందో తెలుసుకుని ఎప్పటికప్పుడు కలెక్టర్ ధనంజయ రెడ్డికి నివేదిస్తున్నారు.

స్పిల్‌వే.. లింకుఛానెల్ పనులు: జోరుగా కాకున్నా. స్పిల్‌వే, లింకు ఛానెల్ పనులు కూడా జరుగుతున్నాయి. స్పిల్‌వే ఆకృతులు ఖరారు కావడంతో పునాదుల్లో కాంక్రీటు వేస్తున్నారు. లింకు ఛానెల్ పనులు కూడా కొనసాగుతున్నాయి. ఈ పనులకు ఎలాంటి ఆటంకం ఏర్పడకుండా ఇక్కడ కూడా పోలీసులు భారీగానే మోహరించారు.

చిత్రాలు: దుర్గాప్రసాద్


తులగాం ఊళ్లోకెళ్లాలంటే.. ఈ బారికేడ్ దాటాల్సిందే


తాజా పరిస్థితిపై ఆరా తీస్తున్న డీఎస్పీ వివేకానంద


జలాశయం ఖాళీని పూడ్చే గార్లపాడు, చిన్నకొల్లివలస వద్ద భారీ మోహరింపు


తులగాం దారిలో చెట్టుకింద సేద తీరుతున్న పోలీసులు

ఎందుకీ బలగాలంటే...

హిరమండలం జలాశయం...
అటు.. ఇటు వరుస కొండలు..
ఆ రెండు వరుసల కొండలను కలుపుతూ..
సుమారుగా 7.2 కి.మీ పొడవున
మట్టికట్ట నిర్మాణం
ఈ నిర్మాణం పూర్తయితే
జలాశయం పనులు పూర్తయినట్లే..
ఇది పూర్తి కావాలంటే...
ఇంకా మూడు ఖాళీలు పూడ్చాలి
అందులో ఒకటి తులగాం వద్ద..
రెండోది గార్లపాడు,
చిన్నకొల్లివలసలకు వెళ్లేదారి..
మూడోది కొండ చివర అంచు!
మొదటిది 200 మీటర్లు..
తరువాతది మరో 200మీ..
మూడోది 750మీ.
ఈ ఖాళీలను పూడ్చేందుకు
ప్రభుత్వం సన్నద్ధమైంది.

ఇబ్బంది ఏమిటంటే

గార్లపాడు, చిన్నకొల్లివలసల రహదారి ఖాళీని పూడ్చేస్తే..ఆ రెండు గ్రామాలకు వెళ్లే దారి మూసుకుపోతుంది. ఆ గ్రామాల పరిధిలోని మరో 10 గిరిజన గ్రామాల వారూ చుట్టు తిరిగి వెళ్లాలి. అందుకనే ఆ రెండు గ్రామాల వారు వద్దంటున్నారు.

తులగాం గెడ్డ వద్ద పూడిస్తే..

ఆ గెడ్డనుంచి వచ్చే నీరు జలాశయాన్ని నింపేస్తుంది..
ఇక కొండ చివరి అంచును పూడ్చేందుకు
ఇలాంటి ఇబ్బందులేవీ లేవు.

కాకపోతే.. తమ పరిహారం సంగతేదో తేల్చాకనే పనులు చేపట్టాలని నిర్వాసితులు డిమాండ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే పోలీసు బలగాలను ఇక్కడికి తీసుకువచ్చారు.

